జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :156 పేజీలు 8 వెల : 5 బుధవారం 18 మార్చి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489



# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

## ఏపీఈడీబీ కార్యాలయ ప్రారంభోత్సవంలో లోకేశ్



మంగళగిరి: రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన ఏకైక లక్ష్యం కావాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆమేరకు పరిశ్రమల స్థాపన ద్వారా ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. మంగళగిరి సమీపంలోని చినకాకానిలో మయూరి టెక్ పార్క్ భవనంలో ఏర్పాటుచేసిన ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.
కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దఎత్తున పెట్టుబడులు సాధించిందని లోకేశ్ అన్నారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని చెప్పారు. గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయన్నారు. ఇప్పుడు వేగాన్ని మరింత పెంచాల్సిన అవసరముందని చెప్పారు. ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలని మంత్రి సూచించారు. నూతన పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ వైస్ చైర్మన్, ఎండీ అభిషిక్త్ కిషోర్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో నాసిరకం భోజనం

## ఆరోపణలు రావడంతో లోకేశ్ ఆకస్మిక తనిఖీ

విజయవాడ: మైలవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాసిరకం భోజనం అంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా రంగంలోకి దిగారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో తారక రామానగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వడ్డిస్తున్న భోజనంపై విద్యార్థులను మంత్రి లోకేశ్ ఆరా తీశారు. 'భోజనం రోజూ బాగోవడం లేదా? ఆ ఒక్క రోజే బాగోలేదా?' అంటూ విద్యార్థులను ఈ సందర్భంగా ప్రశ్నించారు. పాఠశాలలో భోజనం బాగుంటుందంటూ మంత్రికి బదులిచ్చారు విద్యార్థులు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఆ తర్వాత సమీపంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని సైతం ఆయన సందర్శించారు. అందులోని చిన్న పిల్లలతో లోకేశ్ ముచ్చటించారు. ఆ తర్వాత పాఠశాల స్థితిగతులపై మైలవరం ఎంఈవో, హెడ్‌మాస్టర్‌తో లోకేశ్ మాట్లాడారు. ఆ క్రమంలో తనతో పాటు తెచ్చిన నివేదికపై ఎంఈఓతో లోకేశ్ చర్చించినట్లు తెలుస్తోంది. స్థానికాధికారులు, పార్టీ శ్రేణులుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే మంత్రి లోకేశ్ ఈ పాఠశాలను సందర్శించారు. లోకేశ్ పర్యటనపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కూ ఎలాంటి సమాచారం అందలేదని తెలుస్తోంది. మంత్రి లోకేశ్ రాకను తెలుసుకున్న విద్యా శాఖ అధికారులు మైలవరానికి పరుగులు తీశారు.

# రాష్ట్రంలో 14 వేల టన్నుల ఎల్పీజీ నిల్వలు: సీఎం చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో ప్రస్తుతం 14వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. మరికొన్ని టన్నుల గ్యాస్ త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందుల్లేవని, ఆస్పత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు కొరత రాకుండా చూడాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరా అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు ఉన్నట్లు చెప్పారు. ఈ కేవైసీ, ఓటీపీల ద్వారా సిలిండర్ల డైవర్షన్ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్ లభ్యత పెరిగేలా చూడాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలని సమీక్షకు హాజరైన సీఎస్ సాయిప్రసాద్, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ ప్రతినిధులకు సూచించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించాలని.. కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్డ్ నెట్‌వర్క్ ద్వారా సరఫరా అయ్యేలా చూడాలన్నారు.



2లో..

# రాష్ట్రంలో 14వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్

**మరో 15 రోజులకు అవసరమైన నిల్వలు త్వరలోనే మరింత గ్యాస్ సరఫరా కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్డ్ నెట్‌వర్క్ పెంచాలి ప్రజలు పానిక్ కాకుండా చైతన్య పరచాలి అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు సూచన మీడియాకు**

# గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్



2లో..

ఇక మిగిలి ఉన్నది రెండేళ్లే...చివరి ఏడాది ఎన్నికలు మధ్యలో నా పాదయాత్రతో ప్రజల్లో చైతన్యం తెస్తా మరింత పట్టుదలగా మనం ప్రజల్లోకి వెళ్లగలగాలిఒంగోలు పార్టీ కేడర్‌తో సమావేశంలో వైఎస్ జగన్

- **విలువలు,విశ్వసనీయత మీద పుట్టిన వైఎస్సార్‌సీపీ**
- **ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కూటమి**
- **మన పాలనలో క్యాలండర్ ప్రకారం హామీల అమలు**
- **గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి**
- **మనం మంచి చేశాం కనకనే ప్రతి ఇంట్లో పాలనపై చర్చ**



2లో..

# కాంగ్రెస్‌లో చిచ్చు పెడుతున్నదే ఎమ్మెల్యే సంజయ్

- తనతో కలసి పనిచేయాలనడానికి ఆయన ఎవరు?
- ఇంతకు ఆయన ఏ పార్టీకి చెందిన వారో చెప్పాలి
- నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ బంధాన్ని తెంపే కుట్ర
- తాను పార్టీ మారితే అందుకు కారణం సంజయ్ మాత్రమే
- మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



2లో..

# దత్తత తీసుకున్నా.. 3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

- పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే
- పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం
- ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు



# 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది

**గవర్నర్ ప్రసంగంలోనే తప్పులు దొర్లితే ఎలా ఐటి సెక్రటరీ ఎవరో వారిని తొలగించండిఢిల్లీకి వెళ్లి నిధులు తేకుండా..నిధులు ఇచ్చి వస్తున్నారు కాంగ్రెస్ గ్యారెంటీలకు..ప్రభుత్వానికి జీరో వాల్యూ ధన్యవాద తీర్మానంపై ఎందుకు ధన్యవాదాలు తెలపాలి తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ విసుర్లు**

**ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ పెండింగ్ డీఏల విషయంలో జాప్యమెందుకు ఉద్యోగుల గడ్డు పరిస్థితులను పట్టించుకోని సర్కార్ అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన కెటిఆర్**

2లో..

- సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది
- సిఎం సంతకానికే దిక్కులేకపోతే ఎలా
- ఎక్కడ పోయిందో సిట్ ద్వారా వెతికి పట్టండి
- ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా
- గత గవర్నర్ ప్రసంగాలకు..నేటికి ఏం తేడా

# కెటిఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

**గత ప్రభుత్వ పాపాలను మరచి మాట్లాడొద్దు**


**ఏమేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న భట్టి**

హైదరాబాద్:గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు పలు అంశాల్లో తిప్పి కొట్టారు. గత హయాంలో చేసిన తప్పులు మరచి, ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. చేస్తున్న అభివృద్ధిని అభినందించి, తగిన సూచనలు చేస్తే మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు ఏ గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోంది. కానీ రాష్ట్ర మహిళల గౌరవంపై చిన్న చూపు వద్దు. రాష్ట్రాన్ని అభాసుపాలు చేయాలనే ఆలోచన మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనేం ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



# ఆ తీయటి గొతుకలు ..

# హనీ ట్రాప్



- **మోసపోయారో గుల్ల అవుతారు జాగ్రత్త**
- **అమ్మాయిల పేరుతో సైబర్ మోసాలు**
- **ప్రజలను హెచ్చరించిన కమిషనర్ సజ్జనార్**

2లో..

ఉదయం

# గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్

అమరావతి:గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ జగన్‌ది మాత్రమే కాదు.. వైఎస్సార్‌సీపీ అంతా కలిసి కట్టుగా నిర్మించుకున్నాం. వైఎస్సార్‌సీపీ విలువలు,విశ్వసనీయత మీద పుట్టింది. అదే పునాదుల మీద కొనసాగుతోంది. గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్.మనం మంచి చేశాం. కాబట్టే ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం. మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు. ప్రతి ఇంట్లోనూ ఇదే చర్చ జరుగుతోందన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జ్ చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. అవినీతి కోసం మాత్రమే వాళ్లు అధికారంలో ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. మనం అధికారంలోకి వచ్చినప్పుడు అద్భుతమైన రాష్ట్రాన్ని ఇచ్చినట్లు బాబు బిల్డప్. వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసి అప్పగించారు. కేవలంలో ఖజానాలో రూ.100కోట్లు మాత్రమే ఉంచారు. తర్వాత కోవిడ్ లాంటి కష్టాలు ఎదుర్కొన్నాం. ఆర్థికంగా ఒత్తిళ్ల మధ్య మన పరిపాలన సాగింది. ప్రజలకు ఇచ్చిన మాటను ఎప్పుడూ వదిలి పెట్టలేదు. దేశ చరిత్రలో జరగని విధంగా హామీలను అమలు చేశాం. ముందుగానే క్యాలెండర్ ఇచ్చి హామీలను అమలు చేశాం. బడ్జెట్‌లో క్యాలెండర్ పెట్టి పథకాలు అమలు చేశాం. పేదలను, మధ్యతరగతి ప్రజలను ఆదుకున్నాం. మన హయాంలో రూ.3.31లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.2.7లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాలో వేశాం. రెండేళ్లకే చంద్రబాబు కమిటెడ్ అప్పులు.. గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి. చంద్రబాబు హామీలు మోసాలుగా తేలిపోయాయని వైఎస్ జగన్ అన్నారు. 'మన పథకాలన్నీ చంద్రబాబు నాయుడు రద్దు చేశారు. ఈ డబ్బులన్నీ ఎవరి జేబులోకి వెళ్లిపోయాయి. జగన్ ఏం చేయగలిగారు... బాబు ఎందుకు చేయలేక పోతున్నాడని చర్చిస్తున్నారు. అవినీతికి తావు లేకుండా మనం పథకాలు అమలు



చేశాం. ఇప్పుడు దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇదే కొనసాగుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు. అమరావతి పనుల్లో తీవ్రమైన అవినీతి. భూములను శెనక్కాయలకు, బెల్లానికి ఇచ్చేస్తున్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డారు. పార్లమెంటు చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ ఆయనే. ఇలాంటి వాటిపట్ల చంద్రబాబు వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. చంద్రబాబు ఒక పాలకుడిగా వ్యవహరించడం లేదు. మోసం చేశారని బాధితురాలు సీఎంకు ఫిర్యాదు చేస్తే కమిటీలు వేస్తామంటున్నారు. ఆదిమూలం మహిళపై లైంగిక దాడి చేస్తే పంచాయతీ చేశారు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపల్‌పై వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై నో యాక్షన్. మహిళలకు అశ్లీల వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మీద నో యాక్షన్ అన్నారు. చివరకు మంత్రి సంధ్యారాణి పీఏ మీద నో యాక్షన్. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ మీద కూడా నో యాక్షన్. వీడియో, ఫొటోలతో పట్టుబడ్డా నో యాక్షన్. ఆదినారాయణరెడ్డి కొడుకు డ్రగ్స్‌తో పట్టుబడితే నో యాక్షన్. తన కొడుకు స్విమ్మింగ్ పూల్స్? వద్ద తాగుతూ, తూలుతూ అమ్మాయిలతో డ్యాన్స్ చేస్తే నో యాక్షన్ అన్నారు. తన బావమరిది మహిళలపై నీచంగా మాట్లాడితే నో యాక్షన్. చిన్నప్పుడు తాను ఇంతకంటే ఎక్కువే చేశానని బాబు అన్నారు. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు. చంద్రబాబుకు ఇక మిగిలింది రెండేళ్లే. చివరి ఏడాది ఎలాగూ ఎన్నికలున్నాయి. మధ్యలో నా పాదయాత్ర కూడా ఉంటుంది. జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట. కార్యకర్తల ద్వారానే ప్రజలకు మరింత మంచి' అని అన్నారు. ఒంగోలు నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నామని, వాటిలో భాగంగానే ఈ సమావేశం నిర్వహించామని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన ఒక్కరిది కాదని, వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ప్రేమించే ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నిర్మించిన పార్టీ అని జగన్ పేర్కొన్నారు. పార్టీ విలువలు, విశ్వసనీయత మీదే పుట్టిందని.. అదే పునాదులపై ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. గత 16 సంవత్సరాల్లో ప్రజల తరఫున అనేక పోరాటాలు చేశామని, గుండెధైర్యమే వైసీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్ జగన్ చెప్పారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను తుచా తప్పకుండా అమలు చేశామని తెలిపారు. మేనిఫెస్టోను కచ్చితంగా పాటిస్తూ ముందుగానే క్యాలెండర్ ప్రకటించి పథకాలను అమలు చేసినట్టు గుర్తు చేశారు. ఆర్థిక ఒత్తిళ్లు, కోవిడ్ వంటి సంక్షోభాల మధ్య కూడా పేదలు, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచామన్నారు. వైసీపీ హయాంలో తీసుకున్న అప్పుల్లో పెద్ద భాగాన్ని నేరుగా ప్రజల ఖాతాల్లోకి పంపించామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. సీఎంచంద్రబాబు హామీలను నిలబెట్టుకోలేకపోయారని వైఎస్ జగన్ ఆరోపించారు. రెండేళ్లలోనే భారీ అప్పులు చేసినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటిని వినియోగించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ పథకాలను రద్దు చేసి ప్రజలను నిరాశపరిచారని అన్నారు. అమరావతి అభివృద్ధి పనుల్లో అవినీతి జరుగుతోందని జగన్ ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదని, దోపిడీ పెరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారిందని విమర్శించారు. ఈ సందర్భంగా చుండూరు రవికి తన పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజలతో మరింత దగ్గరగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని జగన్ సూచించారు.

# రాష్ట్రంలో 14వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్

అమరావతి:రాష్ట్రంలో ప్రస్తుతం 14వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. మరికొన్ని టన్నుల గ్యాస్ త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందుల్లేవని, ఆస్పత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు కొరత రాకుండా చూడాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరా అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ నుంచి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు ఉన్నట్లు చెప్పారు. ఈ కేవైసీ, ఓటీపీల ద్వారా సిలిండర్ల డైవర్షన్ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్ లభ్యత పెరిగేలా చూడాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలని సమీక్షకు హాజరైన సీఎస్ సాయిప్రసాద్, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ ప్రతినిధులకు సూచించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించాలని.. కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్డ్ నెట్‌వర్క్ ద్వారా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. సీఎన్జీ, పీఎన్జీల వినియోగం గరిష్ఠంగా పెంచాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజలు ప్యానిక్ అవకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ స్టాక్‌లను పెంచేలా చూడాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంచి, మెరుగైన పంపిణీ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ÷ూష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీలోని కేజీ బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసేలా చూడాలని పేర్కొన్నారు. సీఎన్జీ, పీఎన్జీల వినియోగాన్ని గరిష్ఠంగా పెంచే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సమావేశానంతరం ఏపీలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని పైరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. 100 శాతం ప్రజలకు గ్యాస్ అందిస్తున్నామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఉండేవారని.. ఇప్పుడు వారు ఆరోగ్యశాఖ కిందకు మారినట్లు చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరత ఉందని... వాటిని త్వరలో భర్తీ చేస్తామని ప్రకటించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా పెట్టామన్నారు. ఎక్కడ అక్రమ రవాణా జరుగుతున్నా ఉక్కుపాదం మోపుతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.రాష్ట్రంలో గృహావసరాల కోసం ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, ప్రజలు పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దని నాదెండ్ల మనోహర్ తెలిపారు. సాధారణ రోజుల్లో రోజుకు సగటుగా 2.81 లక్షల గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌లు జరుగుతాయని, ప్రస్తుతం రోజుకు సుమారు 2.92 లక్షల సిలిండర్లను సరఫరా చేస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మి ఒక్కసారిగా ఎక్కువ బుకింగ్‌లు చేయడంతో సర్వర్లు జామ్ అవుతున్నాయని చెప్పారు. కేంద్ర నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల తర్వాతే మరో గ్యాస్ సిలిండర్ బుకింగ్‌కు అనుమతి ఉంటుందని గుర్తు చేశారు.బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ఓటీపీ ద్వారా మాత్రమే గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసే విధానం అమలు చేస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఇప్పటికే 616 కేసులు నమోదు చేసి 2500 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాల్ సెంటర్లు ఏర్పాటు చేసి గ్యాస్ సరఫరాను పర్యవేక్షిస్తున్నామని, ప్రజలు యాప్, ఫోన్ కాల్, వాట్సాప్, మిస్డ్ కాల్ లేదా ఆన్‌లైన్ ద్వారా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని మంత్రి సూచించారు. ÷-రజలు పుకార్లను నమ్మకుండా సంయమనం పాటించాలని, రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా సజావుగా కొనసాగుతోందని మంత్రి స్పష్టం చేశారు.

# డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపి

అమరావతి:పార్లమెంట్ చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ పుట్టా మహేషే అని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ విమర్శించారు. ఈ వ్యవహారం పుట్టా మహేష్‌తో మొదలై, పుట్టా మహేష్‌తో ఆగిపోలేదన్నారు. ఇలాంటి వాటిపట్ల సీఎం చంద్రబాబు వ్యవరించిన తీరు అత్యంత దారుణం అని మండిపడ్డారు. తప్పు చేసిన వారిపట్ల చంద్రబాబు చర్యలు తీసుకోలేదని, అందుకే రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ దందాలు జరుగుతున్నాయని ఫైర్ అయ్యారు. ఈ ప్రభుత్వం అత్యాచారాలు, మోసాలపై కమిటీలు వేసి కాలయాపన చేస్తోందన్నారు. కోనేటి ఆదిమూలం మహిళపై లైంగిక దాడిచేస్తే చర్యలు లేవని వైఎస్ జగన్ మండిపడ్డారు. 'డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డాడు. ఇలాంటి వాటిపట్ల సీఎం చంద్రబాబు వ్యవరించిన తీరు అత్యంత దారుణం. ఒక పాలకుడిగా ఆయన వ్యవహరించలేదు. తప్పు చేసిన వారిపట్ల తయన చర్యలు తీసుకోలేదు. అందుకనే విచ్చలవిడిగా జరుగుతున్నాయి. అత్యాచారాం చేశారని, ఆపై మోసం చేశారని బాధితురాలు స్వయంగా ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తే.. దానిపై కమిటీలు అంట. కోనేటి ఆదిమూలం మహిళ మీద దారుణమైన లైంగిక దాడిచేస్తే పంచాయితీ చేశారు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపాల్ మీద వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మీద నో యాక్షన్. మహిళలతో అశ్లీల వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మీద నో యాక్షన్. చివరకు మంత్రి సంధ్యారాణి పీఏ మీదా నో యాక్షన్. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ మీదా నో యాక్షన్. వీడియో, ఫొటోలతో పట్టుబడ్డా.. నో యాక్షన్' అంటూ వైఎస్ జగన్ ్ఁ÷ర్ అయ్యారు. 'ఆదినారాయణ రెడ్డి కొడుకు డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే నో యాక్షన్. ఇలాంటి వాటికి వత్తాసు పలికే భావన సీఎం చంద్రబాబుకు ఉంది కాబట్టే.. ఇలాంటివి జరుగుతున్నాయి. తన కొడుకు స్విమ్మింగ్ పూల్స్ వద్ద తాగుతూ, తూలుతూ అమ్మాయిలతో డ్యాన్స్‌లు చూస్తే నో యాక్షన్. తన బావమరిది అమ్మాయిలకు ముద్దైనా పెట్టాలి, కడుపైనా చేయాలని అని బహిరంగంగా మాట్లాడితే నో యాక్షన్. చిన్నప్పుడు తాను ఇంతకంటే ఎక్కువే చేశానని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు మైండ్ సెట్ ఎలాంటిదో ఇవన్నీ సూచిస్తున్నాయి. కేజీబీవీ మహిళా ప్రిన్సిపాల్ మీద వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మీద నో యాక్షన్. లాగి చెంపకేసి ఒక్కటి పీకాల్సింది పోయి... చేసిందేమిటన్నారు. చంద్రబాబు మైండ్ సెట్ ఎలాంటిదో ఇవన్నీ సూచిస్తున్నాయి. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు' అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

న్యూఢిల్లీ: ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది.

# 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది



హైదరాబాద్: తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో నేనే రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది. ఏళ్లు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి ఏమైంది?తొలి క్యాబినెట్‌లోనే ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన దస్త్రం ఏమైందన్నారు. సీఎం ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్ముతారని, మాయమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.కాంగ్రెస్ నేతలు ఢిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పుకుంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.

పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్దాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు. ఇకపోతే 2023లో ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.46లక్షలు. తాజాగా గవర్నర్ ప్రసంగంలో ఆ సంఖ్య 9.39లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 7వేల ఉద్యోగాలు తగ్గాయనేది వాస్తవమా? కాదా?ఉద్యోగాలు ఎందుకు తగ్గాయి? బీఆర్ఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తక్కువగా వచ్చినా రాష్ట్రాన్ని దీటుగా నిలబెట్టాం. మనది కేంద్రంపై ఆధారపడే రాష్ట్రం కాదని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు జీవో చూపించండి. ఇక్కడే రాజీనామా చేసి నేను వెళ్లిపోతాను' అంటూ సవాల్ విసిరారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించవద్దంటూ డిప్యూటీ సీఎంకు సూచించారు. భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అబద్ధమని.. రాష్ట్రంలోని మహిళలంతా చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నది తప్పు మాట అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలని సినిమా చూపించిందే కాంగ్రెస్ అని.. సోనియా గాంధీని బలిదేవత అని తాము అనలేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ

హైదరాబాద్:తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు , పెండింగ్ డీఏల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆయన ఎండగట్టారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పీఆర్సీ వేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేటికీ ఆ దిశగా అడుగులు వేయకపోవడం ఉద్యోగ వర్గాలను వంచించడమేనని ఆయన విమర్శించారు. పీఆర్సీ గడువు ముగిసి 27 నెలలు కావస్తున్నా ఇంకా పత్తా లేదని, అలాగే 5 డీఏలు బాకీ ఉండటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. కేవలం సర్వీసులో ఉన్న ఉద్యోగులే కాకుండా, రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి రాష్ట్రంలో అత్యంత దయనీయంగా మారిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ చేసిన తర్వాత రావాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందక, ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు సుమారు 80 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించి పలు ఉదాహరణలను ప్రస్తావిస్తూ.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి కూడా డబ్బులు లేక, తమకు రావాల్సిన సొంత సొమ్ము కోసం ఎదురుచూస్తూ ప్రాణాలు వదిలిన ఘటనలు కలచివేస్తున్నాయని పేర్కొన్నారు. 60 లక్షల రూపాయల వరకు బెనిఫిట్స్ రావాల్సిన ఇన్స్పెక్టర్లు, హెడ్ మాస్టర్లు అప్పుల ఒత్తిడితో గుండెపోటుకు గురై మరణించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన విమర్శించారు. మరోవైపు నిరుద్యోగుల విషయంలోనూ ప్రభుత్వం మాట తప్పిందని కేటీఆర్ మండిపడ్డారు. గత ఏడాది జూన్ 2న ప్రారంభిస్తామన్న 'రాజీవ్ యువ వికాసం' పథకం ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని ఎద్దేవా చేశారు. తన పార్టీ అధిష్టానానికి వెయ్యి కోట్లు ఇచ్చే సత్తా ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి, రాష్ట్రం కోసం కష్టపడి పనిచేసిన ఉద్యోగులకు , భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని ఆయన నిలదీశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగుల పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీ ప్రక్రియను వేగవంతం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌లో చిచ్చు పెడుతున్నదే ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల: తనను కాంగ్రెస్ నుంచి బయటకు పంపించేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌ను ఎవరో వెనక ఉండి ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతో కలిసి పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనకు ఆఫర్ ఇచ్చాడని సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చెప్పారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు?, తనను ఎలా కలిసి రమ్మంటారని మండిపడ్డారు. నేను ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. కాంగ్రెస్‌ని వదిలిపెట్టడానికి సంజయ్ కారణం అవుతారు. సంజయ్‌ని ఎవరు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. కాంగ్రెస్‌లోని మిత్రులు ఈ విషయంలో మాట్లాడు తున్నారు. నాకు కార్యకర్తల అభిప్రాయాలు ముఖ్యం. కాంగ్రెస్ అధిష్టానంది కూడా బాధ్యతే. నేను పార్టీని వీడటంలో సంజయ్‌ది ఒక్కటే పాత్ర కాదు. ఆరు గ్యారంటీల అమల్లో జాప్యం ఉంది.. అసంతృప్తి ప్రజల్లో ఉంది. నేను పార్టీని వీడితే పార్టీ అగుతుందా?, ఒక్కడు పోతే ఆగదు. కాంగ్రెస్లోకి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే పరిష్కారం. పార్టీ వారిని దూరం పెడుతుందా?. అలా అయితే కాంగ్రెస్లో సమస్యకు పరిష్కార మార్గం వచ్చినట్టే' అని జీవన్ రెడ్డి సూచించారు. సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని స్పీకర్ అంటున్నారని.. కాంగ్రెస్‌లో కలిసి పనిచేయాలని సంజయ్ అంటున్నారన్నారు. తనకు ఆఫర్ ఇవ్వడానికి సంజయ్ ఎవరు? అని.. తాను పార్టీ వీడతానని ఆయనకు చెప్పానా? అని ప్రశ్నించారు. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా? అని.. తమ పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయే అని జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అసెంబ్లీ లాబీల్లో చేసిన వ్యాఖ్యలపై జీవన్ రెడ్డి స్పందించారు. 'జగిత్యాల ఎమ్మెల్యే తనతో కలిసి పనిచేయాలని నాకు ఆఫర్ ఇచ్చారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు.. నన్ను ఎలా కలిసిరమ్మంటున్నారు. స్పీకర్ ఏమో సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని అంటారు.. సంజయ్ ఏమో కాంగ్రెస్‌లో కలిసి పని చేయాలని అంటారు. సంజయ్ ఎవరు నాకు ఆఫర్ ఇవ్వడానికి?. నేను పార్టీ వీడతనాని ఆయనకు చెప్పానా?. వీడాలని కోరుకోవడం లేదని ఎలా అంటారు?. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా?. మా పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయ్. ఏ పార్టీనో ముందు నువ్వు తేల్చి చెప్పు సంజయ్ అంటూ జీవన్ రెడ్డి ప్రశ్నలు కురిపించారు. నువ్వు ఎవరు కలిసి పనిచేయాలని అంటావు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం ఎంత బాధగా ఉంటది?. ఎంత బాధ ఎంత ఇబ్బందిగా ఉంటే పార్టీ వీడాలనే నిర్ణయం తీసుకుంటామో అర్థం చెస్కోవాలి' అని జీవన్ రెడ్డి అన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


## ఒంటిమిట్ట కోదండరాములవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లను పరిశీలించిన కడప జిల్లా ఎస్పీషెల్కే నచికేత్ విశ్వనాథ్

బద్వేలు ఉదయం ప్రతినిధి



కడప జిల్లా ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల నేపథ్యంలో హెలిప్యాడ్, పార్కింగ్, కల్యాణవేదిక వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న ఒంటిమిట్ట కోదండరాములవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఒంటిమిట్టలో పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కోదండ రామాలయం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, కల్యాణ వేదిక పరిసరాలను పరిశీలించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రాజంపేట ఏ.ఎస్.పీ రామనాథ్ హెగ్డే కు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా వాహనాలు వెళ్లేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పలువురు వి.ఐ.పీ లు ఉత్సవాలకు హాజరు కానున్న నేపథ్యంలో తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. రాజంపేట ఏ.ఎస్.పీ రామనాథ్ హెగ్డే , ఒంటిమిట్ట సి.ఐ నరసింహ రాజు, సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు..!!

జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా...

కడప భ్యూరో ఉదయం ప్రతినిధి



గ్యాస్ సరఫరాపై కొన్ని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులు నమ్మవద్దని, అందులో ఏ మాత్రం వాస్తవం లేదని, జిల్లాలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు సంభందిత అధికారులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. . ఈ సందర్భంగా జెసి డా. నిధి మీనా మాట్లాడుతూ.. జిల్లాలోని 58 గ్యాస్ ఏజెన్సీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. అలాగే సంభందిత డివిజనల్ అధికారులను పర్యవేక్షణాధికారులుగా నియమించమన్నారు. జిల్లా మరియు డివిజనల్ స్థాయిలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసత్య ప్రచారాలు నమ్మి వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా యల్.పి.జి. నిల్వలు అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు చేపడుతామని తెలిపారు.జిల్లాలో గృహ అవసరాల వినియోగ గ్యాస్ కొరత ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉండదన్నారు. గ్యాస్ కంపెనీల ద్వారా సరఫరా సాధారణంగానే కొనసాగుతుందని ప్రజలఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్యాస్ కొరత వస్తుందనే ఉద్దేశంతో వెంట వెంటనే ఆన్లైన్లో గ్యాస్ బుకింగ్ చేయడానికి వెబ్ పోర్టల్ అనుమతించదని కేవలం 25/45 రోజులు (పట్టణ/గ్రామీణ వినియోగదారులు) గడువులో మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. గృహ అవసరాలు, సంక్షేమ వసతి గృహాలు మరియు ఇతర అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో నిలుపుదల ఉండదని స్పష్టం చేశారు.అవసరానికి మించి గ్యాస్ సిలిండర్ల ను నిల్వ చేయడం లేదా కొనుగోలు చేయడం చేయరాదన్నారు. ప్రభుత్వం మరియు జిల్లా పాలన యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నాయన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలన్నారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను (14.21 కెజి) వాణిజ్యఅవసరాల కోసం తరలించిన/ వినియోగించిన అట్టి వారిపై నిత్యావసరాల చట్టం 1955, ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతు భరోసా: రేవంత్‌కు సవాల్‌గా మారిన పెట్టుబడి సాయం!

హైదరాబాద్ ప్రతినిధి,ఉదయం న్యూస్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రైతు భరోసా పథకం అమలు ఇప్పుడు ఆర్థికంగా, రాజకీయంగా పెద్ద సవాల్‌గా మారింది. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి విడత నిధులను విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎకరానికి రూ. 15,000 ఇస్తామన్న మాటను అమలు చేయడంలో ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందులు, విపక్షాల విమర్శలు ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి..

మూడు విడతల వ్యూహం: ఆర్థిక భారమే కారణమా?

ప్రస్తుత యాసంగి సీజన్‌కు సంబంధించి సుమారు రూ. 9,000 కోట్లను రైతులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ నిధులను ఒకేసారి కాకుండా మూడు విడతల్లో విడుదల చేయాలని నిర్ణయించడం వెనుక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. మొదటి విడతగా మార్చి 22న రూ. 3,590 కోట్లను సుమారు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఆ తర్వాత 20 రోజులకు రెండో విడత రూ. 2,650 కోట్లు , ఏప్రిల్ నెలాఖరుకు మూడో విడత నిధులు విడుదల కానున్నాయి. ఈ విడతల వారీ పంపిణీ నిధుల సర్దుబాటులో ఉన్న ఇబ్బందులను స్పష్టం చేస్తోంది.

హామీల అమలుపై ప్రశ్నలు:

రైతు భరోసా నిధుల విడుదలలో జరుగుతున్న ఆలస్యంపై బీఆర్ఎస్, బీజేపీలు గట్టిగా నిలదీస్తున్నాయి. ముఖ్యంగా రాహుల్ బంధు పేరుతో నిధులను పక్కదారి పట్టిస్తున్నారని కేటీఆర్ ఆరోపించగా, ఎన్నికల హామీ ప్రకారం పెంచిన నగదును ఎందుకు ఇవ్వడం లేదని బీజేపీ ప్రశ్నిస్తోంది. మున్సిపల్ ఎన్నికల కోడ్,ఇతర సాంకేతిక కారణాల వల్ల నిధుల విడుదల ఆలస్యమైనప్పటికీ, విత్తనాలు, ఎరువుల కొనుగోలు సమయంలో ఈ సాయం అందకపోవడం రైతాంగంలో కొంత అసంతృప్తికి దారితీసింది. ఈ విమర్శలను తిప్పికొట్టడమే ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ ముందున్న తక్షణ కర్తవ్యం..

సిద్దిపేట వంటి కీలక జిల్లా నుంచి ఈ నిధుల విడుదలను ప్రారంభించడం వెనుక రాజకీయ వ్యూహం కూడా ఉంది. హరీష్ రావు వంటి బలమైన నేతలున్న జిల్లాలో రైతు భరోసాను ఘనంగా ప్రారంభించడం ద్వారా క్షేత్రస్థాయిలో రైతుల మద్దతును కూడగట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. అదే సమయంలో, అర్హులైన రైతుల ఎంపికలోనూ ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. గతంలో సాగులో లేని భూములకు కూడా నిధులు వెళ్లాయన్న విమర్శల నేపథ్యంలో,ఈసారి నిబంధనలను కఠినతరం చేయడం వల్ల మరిన్ని రాజకీయ వివాదాలు తలెత్తే అవకాశం ఉంది. రూ. 9,000 కోట్ల నిధులను సక్రమంగా పంపిణీ చేసి, రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అగ్నిపరీక్ష లాంటిదే.. ఏప్రిల్ నెలాఖరు కల్లా పూర్తి నిధులు జమ కాకపోతే రేవంత్ పై నమ్మకం తగ్గిపోయే అవకాశాలుంటాయి.

## చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో గంజాయి పై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

వంద రోజుల్లోనే గంజాయిని అరికడతామని రెండు సంవత్సరాలైనా పట్టించుకోని కూటమి సర్కార్ మాదకద్రవ్యాలు యువత పైన ప్రభావంపై జిల్లా వ్యాప్తంగా సదస్సులు...అందులో భాగంగా మైదుకూరు లో సెమినార్

కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి




ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ యువత చేతుల్లో పుస్తకాలు ఉండాలి కానీ కొందరి చేతుల్లో నేడు విషపు పదార్థాలు , మత్తు మాత్రలు, గంజాయి లాంటివి కనిపిస్తున్నాయని

ఇది సమాజం ప్రమాదంలో ఉందనడానికి సంకేతమని డ్రగ్స్, మాదకద్రావ్యాల ప్రభావంతో యువత భవిష్యత్తును అంధకారం చేసుకొంటున్నారని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ తెలిపారు మంగళవారం మైదుకూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఆర్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పి రెడ్డి సాయి పాల్గొన్నారు ఈ సందర్భంగా డి. యం.ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ రోజు రోజుకు రాష్ట్రం లో గంజాయి, డ్రగ్స్ వాడకం పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకొన్న కూడా యువత బానిస అవుతున్నారన్నారు. దీని వలన కెరీర్ పై దృష్టి పెట్టలేక, తల్లిదండ్రులు, సమాజం దృష్టిలో చులకన గా ఏర్పడి ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారన్నారు. చదువుతున్న యువత మాదకద్రవ్యలకు బానిస అయ్యి జీవితాలను నాశనం చేసుకొంటున్నారన్నారు. ప్రభుత్వం మాదకద్రవ్యల వాడకంపై కఠినమైన చట్టాలు చేయాలని, ప్రభుత్వం కూడా ప్రభుత్వ యంత్రాంగం తో వాటి వాడకం

వలన దుసప్రభావలపైన చైతన్యం చేయాలన్నారు. ఆర్ ఎస్ఎఫ్ యువతలో చైతన్యం తెచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను చైతన్య వంతులను చేసేందుకు సదస్సులు నిర్వహిస్తుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా ఆర్ఎస్ఎఫ్ ఈ సదస్సులు నిర్వహిస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గంజాయి అరికట్టడంలో ఘోరంగా విఫలం చెందాయని దాని పర్యావసానమే ప్రధానమైన రాజకీయ పార్టీల నేతలు ఎంపీలు ఎమ్మెల్యేలు గంజాయి పార్టీలలో దొరకడమే దానికి నిదర్శనం అన్నారు తక్షణమే కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వంద రోజుల్లోనే డ్రగ్స్ ను అరికడతాం, అలా చేయని పక్షంలో మా ముఖం కూడా చూపియమని చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు

## రెచ్చిపోతున్న ఇసుకాసురులు

ఉదయం న్యూస్ సి.బెళగల్ మార్చి 17.



మండలంలో ఇసుక దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇసుకా సురులు రెచ్చిపోతున్నారు. మండలంలోని తిమ్మం దొడ్డి గ్రామంలో గల తుంగభద్ర నది నుంచి ఇసుక దోపిడి జోరుగా సాగుతుంది. రాత్రి పగలు తేడా లేకుండా తుంగభద్ర నది నుంచి తవ్వకాలు చేపడుతూ ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. రోజుకు 180 నుండి 200 ట్రిప్పుల ఇసుక ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. గత వారం రోజుల నుండి యఛ్చేదగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నాఅధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. రాత్రి పగలు రోడ్డుపై ఇసుక ట్రాక్టర్లు రయ్ రయ్ మంటూ వెళ్తున్న పట్టించుకోకపోవడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా గతంలో మాదిరిగా అధికార పార్టీ నాయకులే ఇసుక దోపిడీకి సూత్రధారులుగా ఉన్నట్లు సమాచారం. మండలంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన అధికారుల సైతం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందుకు ముఖ్య కారణం ప్రభుత్వం ఏర్పాటుచేసిన సింగవరం, ఈర్లదిన్నె, ముడుమాల గ్రామాలలో ఇసుకరిచ్చులలో ఇసుక నిల్వ లేకపోవడంతో అక్రమ ఇసుక రవాణా దారులకు భలే గిరాకీపెరిగింది. ఇదే అదనుగా భావించిన అధికార పార్టీకి చెందిన నాయకులే రోజుకు ఒక్కో ట్రాక్టర్ కు 1200 రూపాయలు ప్రకారం ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ట్రాక్టర్ కు 3000 నుండి 4000 రూపాయలు వరకు ప్రజల నుండి వసూలు చేస్తున్నట్లు సమాచారం.

## జిల్లా వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ పాఠశాల (కేజీబీవీ)సీట్లు పెంచాలి

విద్యార్థుల వలసలు నివారించాలి

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు పట్టణంలో కేజీబీవీ కస్తూర్బా గాంధీ పాఠశాలల సీట్లు పెంచాలని ఎమ్మిగనూరు ఎమ్మార్వో శ్రీనివాసులకు కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆర్ ఏ వి ఎఫ్ నాయకులు ఖాజా కృష్ణ పిఆర్ఎస్ వై ఎఫ్ నాయకులు రఘునాథ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలకు దరఖాస్తు చేసుకున్నటువంటి విద్యార్థులందరికి సీట్లు ఇవ్వాలని అదేవిధంగా కర్నూలు ప్రాంతం వలసలు ప్రాంతం తల్లిదండ్రు వలసలకు వెళ్లి వారి జీవనాన్ని కొనసాగిస్తూ ఉంటారు వలసలకు వెళ్లే సమయంలో విద్యార్థులను ఎక్కడ వదిలి వెళ్లాలో తెలియక విద్యార్థులను కూడా తల్లిదండ్రుల వెంటనే తీసుకు వెళ్లడం జరుగుతుంది కర్నూల్ ప్రాంతంలో అక్షరాస్యతలో రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడినటువంటి ప్రాంతమని ఈ ప్రాంతంలో బాల్య వివాహాలు నిరక్షరాస్యత నెలకొన్న పరిస్థితి ఉంటుంది కాబట్టి మా ప్రాంత ప్రజలు వలసలకు వెళ్లడం వలన అరకుర చదువులతో వారి విద్యార్థుల జీవితాలు ముగిసిపోవడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కస్తూర్బా పాఠశాలకు అప్లై చేసుకున్నటువంటి ప్రతి విద్యార్థి కాకుండా లిమిటెడ్ సీట్లు ఉండటం వలన కొంతమంది విద్యార్థులకు మాత్రమే సీట్లు రావడం జరుగుతుంది సీట్లు రాని విద్యార్థులు మొత్తం వలసలకు వెళ్లడం జరుగుతుంది దీనిని బట్టి చూస్తే బాల కార్మికులుగా తయారు కావడానికి అవకాశాలు ఇదే కాకుండా కొంతమంది చిన్న వయసులోనే బాల్యవివాహాలు కూడా చేయడం జరుగుతుంది కావున పై అధికారులు దీనిపై స్పందించి కర్నూల్ విద్యార్థినీయుల జీవితాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వీరేష్ ఉరుకుంద తదితర నాయకులు పాల్గొన్నారు

## వైవీయూ అభివృద్ధికి నిధులు కేటాయించండి

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి



యోగి వేమన విశ్వవిద్యాలయ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం 100 కోట్ల రూపాయలు కేటాయించాలని వైవీయు పరిరక్షణ సమితి కన్వీనర్ అమృత్ కుమార్ మరియు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేష్ యాదవ్ కోరారు. సోమవారం కలెక్టర్ ఆఫీసులోని ప్రజా సమస్యల పరిష్కార విభాగంలో సంబంధిత అధికారులకు వినతి పత్రం అందించారు. గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యం నుండి వచ్చిన విద్యార్థులకు సేవలు అందిస్తున్న ఈ విశ్వవిద్యాలయంలో అకడమిక్ భవనాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, వసతి గృహాల సౌకర్యాల ఆధునీకరణకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే నూతన ఆడిటోరియం మరియు హెల్త్ సెంటర్ భవనాలను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ ప్రతిపాదిత నిధుల కేటాయింపు విద్యా, పరిశోధన సామర్థ్యాలను పెంచి, ప్రాంత విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైవియు పరిరక్షణ కమిటీ కో కన్వీనర్ భరత్ సింహా, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి సాయి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ట్యాక్స్ కష్టాలు: టెక్నికల్ సమస్యలతో వాహనదారుల ఇబ్బందులు?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




హైదరాబాద్ గ్రీన్ ట్యాక్స్ కష్టాలు టెక్నికల్ సమస్యలతో వాహనదారుల ఇబ్బందులు హైదరాబాద్?లో గ్రేటర్? పరిధిలో 15 ఏళ్లు పూర్తయిన వాహనాలను, గ్రీన్?ట్యాక్స్?తో రెన్యూవల్? చేయించుకోవడానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీఏ వెబ్?సైట్?లో స్లాట్? బుక్? కాకపోవడం, మీసేవ కేంద్రాల్లో గ్రీన్?ట్యాక్స్? ఆప్షన్ కనిపించక పోవడం వంటి సాంకేతిక సమస్యలతో రెన్యూవల్? ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో గడువు దాటిన వాహనాలపై నెలకు రూ.500 చొప్పున జరిమానా విధించనున్నారు. గడువులోపు గ్రీన్?ట్యాక్స్? చెల్లిస్తేనే ఇన్సూరెన్స్? వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు. భారీ జరిమానాల కారణంగా చాలామంది వాహనదారులు రెన్యూవల్? చేయించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు.

## మాధకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం:

కరీంనగర్ ప్రతినిధి,ఉదయం న్యూస్




మాధకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమిష్టి కృషితో డ్రగ్స్ రహిత కరీంనగర్ గా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అన్నారు.

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది.

ఈ సమావేశానికి హాజరైన కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కాన్షియస్ నెస్ క్లబ్బులు చురుగ్గా పనిచేసే విధంగా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని పలు సంక్షేమ శాఖ అధికారులను కూడా డ్రగ్స్ నివారణ కార్యక్రమాల్లో, సమావేశాలు భాగస్వాములను తెలిపారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రగతి ప్రణాళికలను డ్రగ్స్ నిర్మూలన ఒక ముఖ్యమైన అంశమని తెలిపారు. అందుకు తగిన రీతిలో కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలోని యాంటీ డ్రగ్ కమిటీలు చురుగ్గా పనిచేస్తున్నాయని తెలిపారు. వివిధ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని అన్నారు. ప్రజా రవాణా ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల.. మార్చి 17:- ఉదయం న్యూస్ ప్రతినిధి



నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) లో గత 4 రోజుల కిందట మంత్రి ఫరూక్ గారు ఇచ్చిన తర్వాత మిగిలిన 24 చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారుఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 23 వ సారి 33 లక్షల 57 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు . కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు . నంద్యాల టౌన్ , నంద్యాల మండలం మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు







**తనయుని పెళ్లికి ముఖ్యమంత్రిని ఆహ్వానించిన గౌరు కుటుంబం.**

ఈరోజు విజయవాడలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మరియు రాష్ట ఐటీ,విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారిని పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులు మరియు అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి గారు కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసి, వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీన హైదరాబాద్ జీ=జ కన్వెన్షన్ లో గౌరు జనార్దన్ రెడ్డి, సనాతనీల వివాహ వేడుకకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలను అందజేయడం జరిగింది.



## .కేంద్ర మంత్రి కుమార స్వామిని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి కుమార స్వామిని ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు...ఢిల్లీలోని మంత్రి నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు...ఈ సందర్భంగా జిల్లాలో ప్రతిపాదిత పారిశ్రామిక ప్రాజెక్టుల పురోగతి మరియు కొనసాగుతున్న అభివృద్ధి పనుల గురించి కేంద్ర మంత్రి కుమార స్వామికి వివరించిన ఎంపీ నాగరాజు..జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సహకరించాలని కోరారు..

## దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని రేపు మంగళగిరిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి



రాష్ట్రంలోని 11.16 లక్షల దివ్యాంగులకు కూటమి ప్రభుత్వ ఉగాది కానుకదివ్యాంగ్ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్దిదివ్యాంగులకు సహయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీ 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు పథకం వర్తింపు4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' విస్తరణఈ పథకం అమలు కోసం ఏడాదికి రూ.207 కోట్లను ఆర్టీసీకి చెల్లించనున్న ప్రభుత్వంరేపు దివ్యాంగ శక్తి పథకాన్ని మంగళగిరి నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ లతో కలిసి ప్రారంభించనున్న ముఖ్యమంత్రిపథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో కలిసి ప్రయాణించనున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్, మాధవ్ ప్రయాణం అనంతరం దివ్యాంగులకు ఆత్మీయ విందు ఇవ్వనున్న ముఖ్యమంత్రి రేపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో దివ్యాంగ్ శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యేల ఆర్టీసీ బస్సులో దివ్యాంగులతో కలిసి ప్రయాణించనున్న ఎమ్మెల్యేలు...అనంతరం దివ్యాంగులతో కలిసి భోజనం చేయనున్న ప్రజా ప్రతినిధులు. స్త్రీ శక్తి బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు కల్పించిన ప్రభుత్వం ఇప్పటికే స్త్రీ శక్తి పథకం ద్వారా 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేసిన మహిళలు. స్త్రీ శక్తి పథకం కోసం ఇప్పటి వరకు రూ.1826 కోట్లకు పైగా ఖర్చును భరిస్తున్న ప్రభుత్వం. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిశంబర్ 3వ తేదీన సిఎం చంద్రబాబు చేసిన ప్రకటనను అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం

# మీతో కలిసి రాలేం



హర్మూజ్ ప్రాంతానికి యుద్ధ నౌకలను పంపలేం

ట్రంప్‌నకు షాకిచ్చిన మిత్ర దేశాలు

ఆ యుద్ధంతో నాటోకు సంబంధం లేదన్న జర్మనీ

బ్రిటన్, జపాన్‌దీ అదే వైఖరి

పర్షియన్ గల్ఫ్‌లో రవాణాపై ఇరాన్ పట్టుతో ఆందోళన తీవ్రం

టెహ్రాన్, బీరుట్‌లపై బాంబుల వర్షం

దుబాయ్ విమానాశ్రయంపై దాడి

తెరిచిన వెంటనే మూసివేత

దుబాయ్, బీరుట్: అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన సంక్షోభం, తద్వారా ఆర్థిక సంక్షోభం భయాలు చుట్టుముడుతున్నాయి. ఈ నేపథ్యంలో బలప్రయోగం ద్వారా హర్మూజ్ జల సంధిని తెరిపించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అక్కడికి యుద్ధ నౌకలను పంపేందుకు మిత్ర దేశాలతోపాటు చైనా ససేమిరా అన్నాయి. ఆ యుద్ధంతో నాటోకు సంబంధం లేదని ఐరోపా దేశాలు తెగేసిచెప్పాయి. మరోవైపు ఇరాన్, లెబనాన్‌లపై ఇజ్రాయెల్, అమెరికా దాడులను కొనసాగించాయి. ఇరాన్ డ్రోన్ దాడితో దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తెరిచిన కొద్ది గంటల్లోనే మూసివేయాల్సి వచ్చింది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై, ఇంధన మౌలిక వసతులపై ఇరాన్ దాడులను కొనసాగించింది. పశ్చిమాసియాలో సైనిక చర్యను వెంటనే నిలిపేయాలని అమెరికా, ఇజ్రాయెల్‌ను చైనా కోరింది. హర్మూజ్‌ను తెరిపించడానికి చైనా సహా పలు దేశాలు యుద్ధ నౌకలను పంపాలని ట్రంప్ కోరిన నేపథ్యంలో ఆ దేశంస్పందించింది. అన్నివైపుల నుంచీ దాడులను వెంటనే ఆపాలని చైనా సూచించింది.

హర్మూజ్‌ను తెరిపించడానికి ఆచరణీయ ప్రణాళికను తాము కోరుకుంటున్నామని బ్రిటన్ ప్రధాని కీర్‌స్టార్మర్ తెలిపారు. యుద్ధాన్ని మరింత విస్తరించబోమని స్పష్టంచేశారు. దీనిపై అమెరికా, గల్ఫ్, ఐరోపా దేశాలతో చర్చిస్తున్నామన్నారు. దీనిని బట్టి హర్మూజ్‌కు యుద్ధ నౌకలను పంపే ఉద్దేశం ఆయనకు లేనట్లు కనిపిస్తోంది.

జపాన్ ప్రధాని సనాయీ తకాయిచి పార్లమెంటు వేదికగా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పశ్చిమాసియా సముద్ర జలాల మీదుగా రాకపోకలు సాగించే ఆయిల్ ట్యాంకర్లు, నౌకలకు భద్రత కల్పించేందుకు నౌకాదళాన్ని పంపే ఆలోచనేదీ లేదని ఆమె వెల్లడించారు.

## పోరుమామిళ్ల పోస్ట్ ఆఫీస్ లో చోరీ

**పోరుమామిళ్ల ఉదయం ప్రతినిధి**

పోరుమామిళ్ల పోస్ట్ ఆఫీసులో మూడు లక్షలు రూపాయలు తలుపులు పగలగొట్టి తీసుకెళ్లన దొంగలు..ఉదయం సిబ్బంది పోస్ట్ ఆఫీస్ కి రావడంతో ఘటన బయటపడింది..పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అధికారులు..ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు..

## రేపటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన నేటితో ముగియనున్న పాలకవర్గం గడువు

**నంద్యాల మార్చి 17:- ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఏపీ రాష్ట్రంలో 75 మున్సిపాలిటీలు, 11 కార్పొరేషన్లలో పాలకవర్గం గడువు నేటితో ముగియనుంది. ప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారులు రేపు బాధ్యతలు చేపట్టనున్నారు. ఎన్నికలు జరిగి కొత్త పాలక వర్గం ఏర్పడే వరకు వీరే పాలన చూసుకుంటారు. ఇక ఏలూరు కార్పొరేషన్కు జులై 29, మరో 13 పురపాలికల్లో నవంబర్ 21తో గడువు ముగియనుంది. అటు పంచాయతీల్లో ఏపీ ఆర్ 2 నుంచి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగనుంది.

## శ్రీశైలం నీటిని సంరక్షించి రాయలసీమ సాగు, త్రాగునీటి హక్కులను కాపాడాలి.

**చకేసి కెనాల్ ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి.**


**నంద్యాల మార్చి 17:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



శ్రీశైలం ప్రాజెక్టు జల నిర్వహణపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గారికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి సవివరమైన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర రెడ్డి, కార్యవర్గ సభ్యులు నిట్టూరు సుధాకర్ రావుతో కలిసి మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో సమావేశమై రాయలసీమ హక్కులకు సంబంధించిన పలు జీ.ఓలు మరియు కీలక అంశాలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు.కేసీ కెనాల్‌కు సంబంధించి అమల్లో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు, బచావత్ ట్రిబ్యునల్ నిబంధనలు మరియు రాష్ట్ర విభజన చట్టంలోని విధానాలను వివరిస్తూ వాటిని పరిగణలోకి తీసుకుని నీటి విడుదలపై తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.సాగునీటి సలహా మండలి సమావేశానికి ముందుగానే రైతులు విస్తృతంగా రబి పంటలు సాగు చేసిన నేపథ్యంలో, కేసీ కెనాల్ ఆయకట్టుకు ముచ్చుమర్రి మరియు మల్యాల ఎత్తిపోతల పథకాల ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కుందూ నది పరివాహక ప్రాంతంలో నంద్యాల వరకు త్రాగునీటి అవసరాల కోసం అలగనూరు కాలువ ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. ఈ సంవత్సరం శ్రీశైలం రిజర్వాయర్‌కు సమృద్ధిగా నీటి ప్రవాహం వచ్చిన నేపథ్యంలో, ప్రాజెక్టు నిబంధనల ప్రకారం 854 అడుగుల కనీస నీటి మట్టం కంటే దిగువకు నీటిని విడుదల చేయకుండా, విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలిపివేసి నీటిని నిల్వ ఉంచాలని కోరారు. రాబోయే సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున ముందస్తు జాగ్రత్తగా నీటిని సంరక్షించడం అత్యవసరమని తెలిపారు.త్రాగునీరు మరియు సాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రాయలసీమ ప్రాంత నీటి హక్కులను కాపాడుతూ భవిష్యత్తులో నీటి సంక్షోభం తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, కేసీ కెనాల్‌కు మరో తడవ నీటి విడుదల చేపడతామని ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి గారు హామీ ఇచ్చారు.

## ఏపీలో ఉగాదికి జాబ్ క్యాలెండర్ -- 10,000 ప్రభుత్వ ఉద్యోగాలు

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




రాష్ట్ర ప్రభుత్వం ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. మొత్తం 10,000 పోస్టులు మూడు సంవత్సరాల్లో దశలవారీగా భర్తీ చేయాలని ప్రణాళిక రూపొందించారు.ప్రతిపాదిత పోస్టులు: పాఠశాల విద్య ఢ ఇంటర్ -- 3,000 ఎస్ఐ ఢ కానిస్టేబుళ్లు -- 3,000 విశ్వవిద్యాలయ సహాయ ఆచార్యులు -- 1,500 ఏఇ పోస్టులు -- 500సంక్షేమ వసతి గృహాల వార్డెన్లు -- 200 అటవీశాఖ -- 100 స్టాటిస్టిక్స్ అధికారులు -- 200 గ్రూప్-1 -- 100 గ్రూప్-2 -- 500 మూడు సంవత్సరాల్లో దశలవారీగా భర్తీ చేయడంజరుగుతుంది.ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసే ప్రణాళికయువతకు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

## జూన్ నెల దర్శన కోటా విడుదల

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

2026 జూన్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన మే నెల కోటాను మార్చి 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం మార్చి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.ఈ టికెట్లు పొందిన వారు మార్చి 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.21న ఆర్జిత సేవా టికెట్ల విడుదలకల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, జ్యేష్ఠాభిషేకం టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.వర్చువల్ సేవల కోటా విడుదలవర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదలఅంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.శ్రీవాణి దర్శన కోటా విడుదలశ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటావయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదలతిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

## ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నూతన వాహన ప్రారంభోత్సవం

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నూతన టాటా మోటార్ వాణిజ్య వాహనాన్ని ప్రారంభించడం జరిగింది. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు డిక్కీ కోఆర్డినేటర్ పల్లవి దిలీప్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద నాగరాజు అనే వ్యక్తికి ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి కొరకు ప్రభుత్వం అందించే సబ్సిడీ లోన్ కింద వాణిజ్య వాహనాన్ని మంజూరు చేయించగా దానిని ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా నూతన టాటా మోటార్ కమర్షియల్ గూడ్స్ వెహికల్ ను అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వం అని అన్ని కులాలను సమానంగా చూసే పార్టీ ఏదైనా ఉందంటే అది తమ కూటమి ప్రభుత్వమేనని తప్పకుండా ఆ ఘనత తమ ప్రభుత్వానికే చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ వారు అందరితోపాటు సమానంగా ఎదగాలని అన్ని సమాన అవకాశాలు వారు కూడా అందిపుచ్చుకోవాలని వారికి ప్రభుత్వం తరపున ఎదగడానికి లోన్ ద్వారా వెహికల్స్ ను అందించి తద్వారా వారు సొంత కాళ్లపై నిలబడాలని వారి ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలని కూటమి ప్రభుత్వం వారి వైపున నిలబడిందని అన్నారు. ఇవేకాక ఆడవాళ్లకు ఉచిత బస్సు ప్రయాణం, పిల్లలకు అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్మెంట్, వృద్ధులకు వికలాంగులకు అత్యధిక పెన్షన్, ప్రతి ఒక్కరికి తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించి ప్రతి ఒక్కరి అభివృద్ధిని కోరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్ షాలెం టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అంశాలపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు.

**పి జి ఆర్ ఎస్, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సుల ద్వారా అవగాహన కల్పించాలి. జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్.**

**ఉదయం న్యూస్ పాడేరు/అల్లూరి జిల్లా, మర్చి : 17**



, గ్రామ స్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అల్లూరి,పోలవరం జిల్లాలోని రెవెన్యూ అధికారులతో ఆయన రెవెన్యూ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సామీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూఅవగాహన సదస్సులు గ్రామ స్థాయిలో రెవెన్యూ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహించాలన్నారు.
ఫిర్యాదుల పరిష్కారం ఐ విరస్ కాల్స్ పై రెవిన్యూ సదస్సులు ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారుూ+=ూ ద్వారా వచ్చే ఫిర్యాదుల పట్ల అధికారులు అత్యంత శ్రద్ధ వహించి సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు.రీ సర్వే, న్యూటేషన్స్ ఫైల్స్ వివిధ స్థాయిల్లో పెండింగ్లో ఉన్న పిటిషన్ వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలి.అలాగే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని పేర్కొన్నారు.
రాజముద్ర వేసిన పట్టాదార్ పాస్ పుస్తకాలను ఎటువంటి సవరణలు,లోపాలు లేకుండా చూసుకొని ఏప్రిల్ నెలలో(గ్రాదీ) పంపిణీ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు.సివిల్ సప్లైస్ మరియు రేషన్ షాపుల తనిఖీలను నిరంతరం చేపట్టాలని, అలా తన్నిఖీలు నిర్వహించని తాసిల్దార్లపై చర్యలు ఉంటాయని, పెదబయలు, జీకే వీధి మండలాల్లో ఇంకను ఆఫ్లైన్లో రేషన్ పంపిణీ జరుగుతుందని,ఆన్లైన్లో రేషన్ పంపిణీలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అలా లేని వారిపై సోకాస్ నోటిలో జారీ చేయబడుతుందని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.
' కుల ధృవ ప్రత్రాల నమోదు,సుమోటో డ్రైవ్' ద్వారా అర్హులకు కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరగకుండా చూడాలని, వాటిపై టెక్నికల్ సమస్యలు ఉన్నప్పుడు జిల్లా రెవిన్యూ అధికారి ద్వారా పై అధికారులకు పంపించాలని తెలియజేశారు.
ూాా ూవఝు పోర్టల్ సేవలు, ఇ పి టి ఎస్ ప్రొసీడింగ్స్, జిఓల అప్‌లోడింగ్ ప్రక్రియలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, కార్యాలయాల్లో 'ఈ-ఆఫీస్' ద్వారా మాత్రమే ఉత్తర, ప్రత్యుత్తరాల వినియోగాన్ని విధిగా పాటించాలని పేర్కొన్నారు.
పన్నుల వసూలు,వాటర్ టాక్స్ (నీటి పన్ను) వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్వరగా వసూలు జరిగే విధంగా చూడాలని సూచించారు.
అభివృద్ధి, ఎన్నికలు: ఎన్ హెచ్ 516ఇ సివిల్ పనుల పురోగతిని సమీక్షించారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా రెవెన్యూ యంత్రాంగం నిర్వహించిన ఎలక్ట్రోలు నమోదు పై అప్రమత్తంగా ఉండాలని చూశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో రెండు జిల్లాల ప్రాజెక్టు అధికారులు, సబ్ కలెక్టర్ పోలవరం జిల్లా,ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్,ఇంచార్జి ఆర్డీవో ఎంవీఎస్ లోకేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు,వివిధ పౌరసరి పరాల అధికారులు, అల్లూరు జిల్లా ఎ ఏస్ ఓ ప్రశాంత్ కుమార్, మండలాల తహశీల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్, వీఆర్వోలు,రెవెన్యూ సిబ్బంది, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత జిల్లా గా తీర్చిదిద్దుదాం.

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




గజాయి రహిత జిల్లా గా అందరం కసిగట్టుగా తీర్చిదిద్దుదామని బి. మఠం ఎస్సీ శివప్రసాద్ తెలిపారు.డ్రగ్స్,గంజాయి కి వ్యతిరేకంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జన చైతన్య జీపు జాతా పేరుతో బ్రహ్మంగారి మఠం కు చేరుకుంది.సెంటర్ లో జిల్లా ఉపాధ్యక్షులు గండి.సునీల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ణ్ఖీ× రాష్ట్ర కార్యదర్శి జీ.రామన్న,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు మాట్లాడుతూ గంజాయి మత్తులో యువత తమ బాధ్యతలను మరచి భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు అన్నారు.ప్రభుత్వాలు వీటిపై కారణంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.వీరు వల్ల జరిగే అనర్థాల పై పాఠశాలలో,కళాశాలలో పాఠ్యపుస్తకాలలో చేర్చాలని అన్నారు.ప్రతి నియోజకవర్గ కేంద్రాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో క్రీడా మైదానాలలో ఆధునీకరించాలని అన్నారు.డ్రగ్స్,గంజాయి అంతం ణ్ఖీ× పంతంగా సాగుతామని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విజయ్,నాయకులు అరవింద్,దేవా తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని రైతులు వినియోగించుకోవాలని:

**మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు**

**హుస్నాబాద్ ప్రతినిధి,ఉదయం న్యూస్**



మొక్కజొన్న కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడి రైతులు పండించిన మొక్కజొన్న అమ్మకానికి ఇబ్బంది కలగకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి కనీస మద్దతు ధరతో మొక్కజొన్నను కొనుగోలు చేయాలని కోరగా వెంటనే స్పందించిన సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మొక్కజొన్నను కొనుగోలు చేసేందుకు అనుమతివ్వగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మరియు మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మిలు, బొలిశెట్టి శివయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, మార్క్ఫ ఫెడ్ అధికారులతో కలిసి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్నల కొనుగోలు ప్రారంభించారని అదేవిధంగా రైతులకు ఇబ్బంది కలుగకుండా జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే పూర్తిస్థాయిలో మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందరాదని ఆ ప్రకటనలో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## రైతులు గడ్డి వాము దొడ్లోపై జాగ్రత్తగా ఉండండి




హొలగుంద ఉదయం న్యూస్ మండల ప్రజలకు తెలియజేయడమేమనగా.. మీ గ్రామాలలో మీరు పశువుల కొరకు గడ్డివాములు ఏర్పాటు చేసుకొని ఉంటారు. ఈ సంవత్సరం వేసవికాలంలో ఎండలు విపరీతంగా ఉండడం వలన లేదా ఏదైనా ఎలక్ట్రికల్ వైర్ల రాపిడి వలన అగ్ని ప్రమాదాలు ఏర్పడి గడ్డివాములు తగలబడి, మీకు నష్టం చేకూరే అవకాశాలు ఉన్నందువలన, ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ గడ్డివాములు పైన ఎటువంటి కరెంటు వైర్లు గాని లేకుండా చూసుకుంటూ, గడ్డివాములు పైన తగిన కవర్లుతో కప్పి మీ గడ్డివాములను మంగళవారం కాపాడుకోవాల్సిందిగా కోరడమైనది. అగ్ని ప్రమాదాలు ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101 కి గాని లేదా ఫైర్ కంట్రోల్ నెంబర్.o91 91001 08101 కు గాని ఫోన్ చేయండి.. . ఎస్సై దిలీప్ కుమార్, తెలిపారు

## రైతు సోదరులు సోదరీమణులకు హృదయపూర్వక ఆహ్వానం:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ నెల 20 నుండి 22వ వరకు నర్మెట్టలో వ్యవసాయ,మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతు మహోత్సవం నిర్వహించ బడుతున్నది. ప్రత్యేక ఆకర్షణగా వ్యవసాయ, ఉద్యానవన మరియు పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన ప్రత్యేక స్టాల్స్,బ్యాంకులు, ఎఫ్ బి ఓ, స్టార్టప్‌లు మరియు ప్రైవేట్ కంపెనీల ప్రదర్శనలు మరియు అధికారులు, శాస్త్రవేత్తలతో రైతులకు ప్రత్యేక ముఖాముఖీ కార్యక్రమాలు:22 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం మరియు రైతు భరోసా నిధుల విడుదల.. కావున ఈ వేడుకలో ప్రజాప్రతినిధులు, ఆదర్శ రైతులు, మరియు రైతు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.తుమ్మల నాగేశ్వరరావురాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, చేనేతఢజౌళి,సహకార శాఖ మంత్రి కోరారు.

# ఒకేసారి 4 స్పెషల్ స్కీమ్స్ ప్రకటించిన బ్యాంక్..



చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో పలు బ్యాంకులు కొత్త స్కీమ్స్ కూడా తీసుకొస్తున్నాయి. వీటి కింద ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. కిందటి రోజు ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒక స్పెషల్ డిపాజిట్ స్కీమ్ తీసుకురాగా.. ఇప్పుడు మరో బ్యాంకు కూడా అదే బాటలో పయనించింది. ఏకంగా 4 స్పెషల్ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. గత కొంత కాలంగా చాలా బ్యాంకులు వడ్డీ రేట్లను ఎక్కువగా ఆఫర్ చేస్తుండటం ఒక కారణం కావొచ్చు. బ్యాంకుల్లో డిపాజిట్లపై వడ్డీ రేట్లను బట్టి గ్యారెంటీ రిటర్న్స్ ఆశించవచ్చు. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు వడ్డీ కాస్త ఎక్కువ ఇస్తాయి. అయితే ఇంకా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎక్కువగానే ఉంటుందని చెప్పొచ్చు. పలు బ్యాంకులు కొంతకాలంగా డిపాజిట్లకు సంబంధించి కొత్త స్కీమ్స్ ఆఫర్ చేస్తున్నాయి. అంటే నిర్దిష్ట కాల పరిమితితో ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తూ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని తీసుకొస్తున్నాయి. ఇప్పుడు నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఒకేసారి 4 స్పెషల్ ఎఫ్‌డీ పథకాల్ని ప్రకటించింది. దీంతో ఇప్పుడు రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందుతుండగా.. సీనియర్ సిటిజెన్లకు మాత్రం 9.25 శాతం వరకు వడ్డీ అందుతోంది. ఈ మేరకు ఈ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అధికారిక ప్రకటన విడుదల చేసింది. 2024, మార్చి 18 నుంచే కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. గరిష్టంగా రూ. 5 కోట్ల వరకు డిపాజిట్ చేయొచ్చని వెల్లడించింది. కొత్త స్పెషల్ స్కీమ్స్ వివరాలు ఇప్పుడు చూద్దాం. 366 రోజుల నుంచి 1095 రోజుల స్పెషల్ డిపాజిట్లపై జనరల్ సిటిజెన్లకు 7.75 శాతం వడ్డీ అందిస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 8.50 శాతం వడ్డీ వస్తోంది.

400 రోజుల టెన్యూర్‌తో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం తీసుకురాగా.. ఇక్కడ రెగ్యులర్ సిటిజెన్లకు 8.4 శాతం, సీనియర్ సిటిజెన్లకు 9.15 శాతం వడ్డీ అందుతోంది. 555 రోజుల స్పెషల్ డిపాజిట్‌పై వరుసగా వీరికి 8.50 శాతం, 9.25 శాతం చొప్పున వడ్డీ ఇస్తోంది బ్యాంకు. 1111 రోజుల స్పెషల్ టెన్యూర్ డిపాజిట్‌పైనా ఇంతే మొత్తం వడ్డీ అందిస్తుండటం గమనార్హం.

ఈ బ్యాంకులో సాధారణంగా 7 రోజుల నుంచి పదేళ్ల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి గరిష్టంగా 850 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే 4 శాతం నుంచి గరిష్టంగా 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది.

ఇతర స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల విషయానికి వస్తే శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్స్‌కు 3.75 శాతం నుంచి 8.50 శాతంగా ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు 4 నుంచి 9.20 శాతంగా ఉంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు పైమాదిరిగానే ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 9 శాతం వడ్డీ వస్తోంది. సూర్యోదయ్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు 4 నుంచి 9.01 శాతం, 4.40 శాతం నుంచి 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి.

# లక్షను రూ. 15 కోట్లు చేసిన స్టాక్ ఇది.. టార్గెట్ ప్రైస్ భారీగా పెంపు!



స్టాక్ మార్కెట్లలో షార్ట్ టర్మ్ కంటే దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లు మంచి రిటర్న్స్ అందుకుంటారన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మనం అలాంటి ఒక స్టాక్ గురించే తెలుసుకుందాం. ఇక్కడ ముఖ్యంగా బోనస్ షేర్లతోనే ఇన్వెస్టర్ల పంట పండిందని చెప్పొచ్చు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు సార్లు బోనస్ షేర్లను ఇష్యూ చేయడం విశేషం. దీంతో పెట్టుబడిపై ఎన్నో రెట్ల రాబడి అందుకున్నారు. దీని గురించి చూద్దాం. మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? లాంగ్ టర్మ్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ కేవలం స్టాక్ ధర పెరగడంతో మాత్రమే లాభం పొందడు. డివిడెండ్లు, బోనస్ షేర్లు, షేర్ల బైబ్యాక్, స్టాక్ స్ప్లిట్ వంటివి ఎన్నో ప్రభావితం చేస్తుంటాయి. దీంతో ఎలాంటి అదనపు పెట్టుబడి లేకుండానే అదిరిపోయే రిటర్న్స్ సొంతం చేసుకోవచ్చు. అందుకే దిగ్గజ పెట్టుబడిదారులు చాలా మంది కూడా స్టాను దీర్ఘకాలం హోల్డ్ చేయాలని చెబుతుంటారు. సక్సెస్ అయింది ఎక్కువగా అలాంటి వారే కావడం విశేషం. అలా దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందించిన స్టాక్స్‌లో ఒకదాని గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. అదే సంవర్ధన మదర్‌సన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్. లాంగ్ టర్మ్ ఇన్వెస్టర్లకు ఇది ఏకంగా 1,38,900 శాతం రిటర్న్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 112 లెవెల్స్‌లో ఉంది. గత కొంత కాలంగా ఈ షేరు కాస్త ఒడుదొడుకులకు లోనైంది. అంతలా రిటర్న్స్ అందించలేదు. ఏడాదిలో 70 శాతం రిటర్న్స్ ఇచ్చినప్పటికీ సుదీర్ఘ కాలంలో మాత్రం భారీగా పెరిగింది. దీని మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 75.62 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 126.50 కాగా.. కనిష్ట ధర రూ. 111.40 గా ఉంది. షార్ట్ టర్మ్‌లో పెద్దగా రిటర్న్స్ అందించని ఈ స్టాక్ లాంగ్ టర్మ్‌లో ఇన్వెస్టర్ల పంట పండించింది. తలరాతనే మార్చేసింది. 1999లో ఈ స్టాక్ ధర పైసా కంటే తక్కువే. అంటే 25 ఏళ్ల కింద కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టి అలాగే హోల్డ్ చేసినట్లయితే ఆ పెట్టుబడి ఇప్పుడు రూ. 15 కోట్లకు చేరింది.

5 సార్లు బోనస్ షేర్లు.. రెండు దశాబ్దాల వ్యవధిలో ఈ కంపెనీ ఏకంగా 5 సార్లు బోనస్ షేర్లను ప్రకటించింది. ప్రతిసారీ 1:2 రేషియోలో అంటే ఇన్వెస్టర్ దగ్గర ఉన్న ప్రతీ 2 షేర్లకు అదనంగా ఒక షేరు ఉచితంగా వచ్చి చేరింది. ఇలా మొత్తం 5 సార్లు ఇన్వెస్టర్లు ఫ్రీ షేర్లు పొందారు. మొదటగా 2012లో బోనస్ షేర్లు ప్రకటించగా.. తర్వాత మరో 4 సార్లు ఆఫర్ చేసింది. దీంతో షేర్ల సంఖ్య విపరీతంగా పెరిగిందని చెప్పొచ్చు. మదర్‌సన్ స్టాక్ రానున్న రోజుల్లో కూడా ముందుకు దూసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రముఖ బ్రోకరేజీ సంస్థ ప్రభుదాస్ లీలాధర్ ఈ స్టాక్ బుల్లిష్ జోన్‌లో ఉన్నట్లు చెబుతోంది. స్టాక్ రేటింగ్ పెంచింది. బై కాల్ ఇచ్చి టార్గెట్ ప్రైస్‌ను రూ. 150 గా పేర్కొంది. ప్రస్తుత ధరతో పోలిస్తే ఇది దాదాపు 30 శాతం ఎక్కువే. ఇటీవల డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఈ కంపెనీ ఏకీకృత ప్రాతిపదికన రూ. 25,752. 26 కోట్ల నికర ఆదాయాన్ని ప్రకటించింది. నికర లాభం రూ. 570 కోట్లుగా నమోదైంది.

# రూ.1 లక్షకు ఎంతొస్తుంది? పన్ను ఆదాకు ఏది బెస్ట్?

మీరు పన్ను ఆదా కోసం పెట్టుబడి పెట్టాలనుకుంటు న్నారా? మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయండి. అలాగే కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఎన్ఎస్‌సీ, 5 ఏళ్ల ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్.. ఈ రెండింటిలో ఏది బెటర్? రూ.1 లక్ష డిపాజిట్ పై ఎందులో ఎంతొస్తుంది? ట్యాక్స్ బెనిఫిట్స్ ఎలా ఉన్నాయి.. అనేది తెలుసుకుందాం. పన్ను ఆదా పెట్టుబడుల కోసం చాలా రకాల మార్గాలు ఉన్నాయి. అందులో చాలా పాపులర్ అయినవి కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, 5 ఏళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్. ఈ రెండింటిలో పన్ను ఆదా బెనిఫిట్స్ తో పాటు ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, ఈ రెండింటిని పోల్చి చూసినప్పుడు ఎందులో ఎక్కువ లాభం? ఈ రెండు పథకాల ప్రయోజనాలు, పరిమితుల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఈ స్కీమ్స్‌లో రూ.1 లక్ష డిపాజిట్ చేస్తే ఎంత లాభం ఉంటుంది? నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ స్కీమ్‌లో ప్రస్తుతం 6.8 శాతం వడ్డీ రేటు వస్తోంది. ప్రతి ఏటా కంపౌండింగ్ బెనిఫిట్స్ లభిస్తాయి. అదే ట్యాక్స్ సేవింగ్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయానికి వస్తే వడ్డీ రేట్లు బ్యాంకులను బట్టి 6 శాతం నుంచి 8 శాతం వరకు ఉన్నాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ జమ చేస్తారు. ఎఫ్‌డీ రేట్లు ముందుగా ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తాయి. ఎన్ఎస్‌సీ పెట్టుబడులు సెక్షన్ 80సీ పరిధిలోకి వస్తాయి. దీంతో రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. ఇది ఓవరాల్ రిటర్న్స్ ని పెంచుతుంది. మరోవైపు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ అనేది ట్యాక్స్ పరిధిలోకి వస్తుందని గుర్తుంచుకోవాలి. రూ. 40 వేల వడ్డీ లిమిట్ దాటితో 10 శాతం టీడీఎస్ కట్ అవుతుంది. ఇది సీనియర్ సిటిజన్లకు రూ.50 వేలుగా ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా రూ.1.5 లక్షల వరకు పన్ను బెనిఫిట్స్ పొందవచ్చు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లో కనీసం రూ.100 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్ఠ పరిమితి అంటూ ఏమీ లేదు. 5 ఏళ్ల ఫిక్సడి డిపాజిట్లలో



బ్యాంకులను బట్టి పెట్టుబడి లిమిట్ మారుతుంటుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ లో 5 ఏళ్ల లాకిని పీరియడ్ ఉంటుంది. ప్రత్యేక సందర్భాల్లో ప్రీమెచ్యూర్ చేస్తే పెనాల్టీలు కట్టాలి. ఎఫ్‌డీలు సైతం 5 ఏళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. అయితే, కొన్ని బ్యాంకులు ప్రీమెచ్యూర్ విత్ డ్రా ఆప్షన్ అందిస్తున్నాయి. అయితే పెనాల్టీలు ఉంటాయి. ఈ రెండు పథకాలు చాలా తక్కువ రిస్క్ ఉండే పథకాలు. ఎన్ఎస్‌సీ స్కీమ్ కి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉంటుంది. అలాగే డిపాజిట్లకు రూ.5 లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజీ ఉంటుంది.

## వెంటనే పూర్తి చేయాలని ఆదేశం!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని ఎంపిక చేసిన బ్యాంకులకు తీవ్ర హెచ్చరికలు చేసింది. సైబర్ దాడులు జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి రిస్క్‌లను ఎదుర్కొనేందుకు సెక్యూరిటీని తీవ్రతరం చేయాలని ఆదేశించింది. సీఎస్ఐటీఈ ప్రత్యేక తనిఖీల్లో లోపాలు గుర్తించినట్లు వెల్లడించింది. బ్యాంకుల పని తీరు, వాటి భద్రతపై ఎప్పటికప్పుడు నిఘా వేస్తుంది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. మార్గదర్శకాలను ఉల్లంఘించిన బ్యాంకులపై చర్యలు తీసుకోవడంతో పాటు సైబర్ దాడుల వంటి రిస్కులు ఎక్కువగా ఉన్న వాటిని హెచ్చరిస్తుంది. తాజాగా అలాంటి హెచ్చరికలే చేసింది. కొన్ని బ్యాంకులకు తీవ్రమైన సైబర్ దాడుల ముప్పు పొంచి ఉన్నట్లు హెచ్చరికలు చేసిందని ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. వాటిని ఎదుర్కొనేందుకు వెంటనే సెక్యూరిటీని బలోపేతం చేసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నాయి. ఈ మేరకు సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎక్జామినేషన్ సిఫార్సుల మేరకు బ్యాంకులకు హెచ్చరికలు పంపించింది రిజర్వ్ బ్యాంక్. తమ తనిఖీల్లో లోపాలు గుర్తించిన ప్రతి చోటా ఆర్‌బీఐ యాక్షన్ పాయింట్లను కూడా అందించింది. సీఎస్ఐటీఈ అనేది ఆర్‌బీఐకి అనుబంధంగా పని చేస్తుంది. విపత్తులను ఎదుర్కొనేందుకు బ్యాంకుల సన్నద్ధత, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ ప్లాట్ ఫామ్స్ సామర్థ్యాలు, మోసాలను గుర్తించే సామర్థ్యం వంటి వివిధ రకాల బ్యాంకుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు సహాయం చేస్తుంది. అన్ని బ్యాంకుల ఐటీ సిస్టమ్స్ లో లోతైనా పరిశీలన చేస్తుంది ఈ పర్యవేక్షణ బృందాలు. గ్రే ప్రాంతాలను గుర్తించి తీసుకువాల్సిన చర్యలను సూచిస్తాయి. అయితే, సాధారణంగా రిజర్వ్ బ్యాంక్ ప్రతి ఏటా నిర్వహించిన యాన్యువల్ రిస్క్ అసెస్మెంట్ తనిఖీలకు సీఎస్ఐటీఈ అనేది వేరుగా ఉంటుంది. బ్యాంకులపై నిఘా పెంచే క్రమంలో ఈ సెబర్ సెక్యూరిటీ ఫ్రేమ్ వర్క్ ప్రారంభించింది ఆర్‌బీఐ. 'బ్యాంకుల్లోని సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాల్లో ఉన్న లోపాలను గుర్తించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సారి ఎక్కడ చర్యలు తీసుకోవాలో సూచిస్తూ కొన్ని యాక్షన్ పాయింట్లు అందించింది. ' అని ఓ బ్యాంక్ పేర్కొన్నట్లు మనీకంట్రోల్ పేర్కొంది. ఈ విషయంపై ఆర్‌బీఐకి ఇ-మెయిల్ పంపించగా ఎలాంటి సమాధానం రాలేదని తన కథనంలో పేర్కొంది. మరోవైపు.. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ టి.రాబి శంకర్ ఫిబ్రవరి 9 వ తేదీన కీలక వ్యాఖ్యలు చేశారు. బ్యాంకింగ్ సెక్టార్ సరికొత్త సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కస్టమర్ల సౌకర్యం సహా ఇతర అంశాలపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, దాంతో పాటు మెరుగైన సౌకర్యాలను అందించాలన్నారు. ఈ మేరకు ముంబైలో జరిగిన 19 వ బ్యాంకింగ్ టెక్నాలజీ కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారు. బ్యాంకులు తమ సెక్యూరిటీ వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని, లోపాలు గుర్తించిన వాటిని సరి చేసుకోవాలన్నారు.

# అడుగు దూరంలో మూడో ప్రపంచ యుద్ధం..

ఉక్రెయిన్‌తో గత రెండు సంవత్సరాలుగా యుద్ధం చేస్తోన్న రష్యా.. తన పంతం నెగ్గించు కునేందుకు ఎంతటి సాహసానికైనా వెనుకాడ బోమని అంటోంది. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్.. పలుసార్లు అణు యుద్ధం గురించి కూడా హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు నాటో బలగాలు సాయం చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా, అమెరికా నేతృత్వంలోని నాటో కూటమి మధ్య ఘర్షణ తలెత్తితే అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని పుతిన్ అన్నారు. అయితే, దీన్ని ఎవరూ కోరుకోవడం లేదని తెలిపారు. నాటో దళాలు ఇప్పటికే ఉక్రెయిన్‌లో ఉన్నాయని చెప్పారు. మూడో ప్రపంచ యుద్ధం అడుగు దూరంలో ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ దేశాలను హెచ్చరించిన పుతిన్.. అమెరికా నేతృత్వంలోని నాటో సైనిక కూటమి, రష్యా మధ్య ప్రత్యక్ష వైరుధ్యం అంటే మూడో ప్రపంచ యుద్ధానికి ఒక అడుగు దూరంలో ఉందని, అయితే అలాంటి దృశ్యాన్ని ఎవరూ కోరుకోవడం లేదని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యా, పశ్చిమ దేశాల మధ్య సంబంధాలు 1962లో క్యూబా సంక్షోభం తర్వాత అత్యంత దారుణంగా దెబ్బతిన్నాయి. పుతిన్ తరుచూ అణు యుద్ధం గురించి హెచ్చరించినా కానీ ఉక్రెయిన్‌లో ణ్వాయుధాలను ఉపయోగించాల్సిన అవసరం తనకు ఎప్పుడూ కలగలేదని చెప్పారు.రాబోయే రోజుల్లో ఉక్రెయిన్‌లో నాటో సైనిక దళాలను మోహరించడాన్ని తాను తోసిపుచ్చలేనని గత నెలలో ఫ్రాన్స్ అధ్యక్షుడు



ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ వ్యాఖ్యానించారు. వీటిని తూర్పు ఐరోపాలోని పలు దేశాలు మర్దించాయి. ఈ క్రమంలో మెక్రాన్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. రష్యా, నాటో బలగాల మధ్య యుద్ధ ముప్పు గురించి రాయిటర్స్ అడిగిన ప్రశ్నలకు పుతిన్ పై విధంగా స్పందిం చారు. ఆధునిక ప్రపంచంలో ఏదైనా సాధ్యమే అని ఆయన బదులిచ్చారు. 'ఇది పూర్తి స్థాయి మూడో ప్రపంచ యుద్ధం.. ఒక అడుగు దూరంలో ఉంటుందని అందరికీ స్పష్టత ఉంది.. దీని గురించి ఎవరికీ ఆసక్తి లేదని నేను భావిస్తున్నాను' అని రష్యా చరిత్రలో అతిపెద్ద విజయం సాధించిన తర్వాత పుతిన్ విలేకరులతో అన్నారు. అయితే, ఉక్రెయిన్‌లో నాటో సైనిక సిబ్బంది ఇప్పటికే ఉన్నారని, రష్యా యుద్ధభూమిలో ఇంగ్లిష్, ఫ్రెంచ్ రెండింటినీ మాట్లాడిందని పుతిన్ తెలిపారు. 'ఇందులో మొదట వారికి ఎటువంటి మంచి జరగడం లేదు.. ఎందుకంటే వారు అక్కడ పెద్ద సంఖ్యలో చనిపోతున్నారు' అని పేర్కొన్నారు.

ఇక, మార్చి 15 నుంచి 17 మధ్య రష్యా ఎన్నికల సమయంలో ఉక్రెయిన్ దాడులను తీవ్రతరం చేసింది. సరిహద్దు ప్రాంతాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించింది. ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడం అవసరమని మీరు భావిస్తున్నారా? అని అడిగిన ప్రశ్నకు పుతిన్.. దాడులు ఇలాగే కొనసాగితే తమ భూభాగాన్ని రక్షించడానికి రష్యా మరింత ఉక్రేనియన్ భూభాగం నుంచి బఫర్ జోన్‌ను సృష్టిస్తుందని చెప్పారు.

'ఈ రోజు జరుగుతున్న విషాద సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, కీవ్ పాలనలోని భూభాగాల్లో ఒక నిర్దిష్ట 'శానిటరీ జోన్'ని సృష్టించడానికి మేము ఏదో ఒక సమయంలో బలవంతపు చర్యలు చేపడతాం' అని పుతిన్ అన్నారు. అయితే, దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించడానికి నిరాకరించిన పుతిన్.. అటువంటి జోన్ రష్యన్ భూభాగాన్ని చేరుకోకుండా విదేశీ ఆయుధాలను నిరోధించడానికి తగినంత పెద్దదిగా ఉండాలని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని తీవ్రతరం చేయడాన్ని మెక్రాన్ ఆపివేసి.. శాంతి స్థాపనలో కీలక పాత్ర పోషించాలని తాను కోరుకుంటున్నానని పుతిన్ అన్నారు.. 'నేను పదే పదే చెబుతున్నాను.. నేను మళ్లీ అదే చెబుతాను.. మేము శాంతి చర్చల కోసం ఉన్నాం.. కానీ శత్రువుల తూటాలు అయిపోతున్నందున కాదు' అని రష్యా అధ్యక్షుడు ఉద్ఘాటించారు.

# సార్వత్రిక ఎన్నికల వేళ ఈసీ సంచలన నిర్ణయం.. 6 రాష్ట్రాల హోం సెక్రటరీల తొలగింపు.. డీజీపీ కూడా!

లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. 6 రాష్ట్రాలకు చెందిన హోం శాఖ సెక్రటరీలను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే ఓ రాష్ట్ర డీజీపీని కూడా విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.




సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శు లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బెంగాల్ పోలీస్ బాస్‌ను పక్కన పెడుతూ సంచలన ఉత్తర్వులు వెలువరించింది.

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, జారండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ హోం శాఖ కార్యదర్శులను ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.

**సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శు లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బెంగాల్ పోలీస్ బాస్‌ను పక్కన పెడుతూ సంచలన ఉత్తర్వులు వెలువరించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.**

అలాగే మిజోరం, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాల్లోని సీనియర్ అధికారులపై కూడా వేటు పడింది. మరోవైపు.. పశ్చిమ బెంగాల్ డీజీపీ రాజీవ్ కుమార్‌ను కూడా విధుల నుంచి ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ఈసీ తొలిసారి చర్యలు తీసుకుంది. బృహన్ ముంబై కార్పొరేషన్ అధికారులపైనా కూడా ఈసీ వేటు వేసింది. బీఎంసీ కమిషనర్, అదనపు, డిప్యూటీ కమిషనర్లను ఈసీ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# నన్ను ఇంకేమీ మాట్లాడనివ్వకండి.. లాయర్‌కు సీజేఐ వార్నింగ్

ఎన్నికల బాండ్ల పథకం రద్దుచేసిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆ వివరాలను బహిర్గతం చేయాలని ఎస్బీఐ, ఈసీలకు స్పష్టం చేసింది. దీంతో గతవారం ఎస్బీఐ వివరాలను అందజేయగా... ఈసీ వెబ్‌సైట్‌లో వాటిని ఉంచింది. ఈ నేపథ్యంలో డేటా అసంపూర్తిగా ఉందని మరో వ్యాజ్యం సుప్రీంకోర్టులో దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన రాజ్యాంగ ధర్మాసనం.. మరో నాలుగు రోజుల్లో మొత్తం డేటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. దీనిపై విచారణ సమయంలో అనుకోని సంఘటన జరిగింది.ఎన్నికల బాండ్ల అంశంపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ లాయర్ అదిశ్ అగర్వాల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దుకు సంబంధించిన తీర్పుపై సుమోటోగా సమీక్ష చేయాలని లాయర్ అదీశ్ అగర్వాల్ కోరడంతో చీఫ్ జస్టిస్ తీవ్రంగా స్పందించారు. 'మీరు సీనియర్ న్యాయవాది మాత్రమే కాదు ఎస్సీబీఏ అధ్యక్షుడు. నా సుమోటో అధికారాలను ప్రశిస్తూ లేఖ రాశారు. ఇవన్నీ ప్రచారానికి సంబంధించిన అంశాలు.. మేము దీనిలో భాగం కాలేం.. నన్ను ఇంకేమీ మాట్లాడనివ్వద్దు.. ఇది అసహ్యంగా ఉంటుంది' వార్నింగ్ ఇచ్చారు. అలాగే, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం అగర్వాల్ అభ్యర్థనను తప్పుబట్టారు. మేము దీనికి మద్దతు ఇవ్వబోమని వ్యాఖ్యానించారు. ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిలిపివేయాలంటూ రాష్ట్రపతి



ద్రౌపది ముర్ముకు ఆయన రాసిన లేఖ తీవ్ర గందరగోళం సృష్టించింది. అగర్వాల్ లేఖతో తమకు ఎలాంటి సంబంధం లేదని, అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని బార్ అసోసియేషన్ ప్రకటన చేసింది. రాష్ట్రపతికి లేఖ రాసేందుకు తాము అగర్వాలకు అధికారం ఇవ్వలేదని స్పష్టం చేసింది. 'ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ ఛైర్మన్ హోదాలో అగర్వాల్ ఈ లేఖ రాసినట్లు కన్పిస్తోంది.. అయితే కమిటీ సభ్యులు ఆయనకు అలా లేఖ రాసే అధికారం ఇవ్వలేదు.. అంతేకాక ఆ లేఖలో ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలను వారెవ్వరూ సమర్ధించడం లేదు... అగర్వాల్ చర్య, ఆయన రాసిన లేఖలోని వివరాలు సుప్రీంకోర్టు అధికారానికి భంగకరంగా ఉన్నాయి.. ఈ చర్యను తాము నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాం'బార్ అసోసియేషన్ తీర్మానం చేసింది. ఇక, రాష్ట్రపతికి అగర్వాల్ రాసిన లేఖలో 'రాజ్యాంగపరమైన ప్రతిష్టంభనను కలిగించే విధంగా తీర్పులు వెలువరించడానికి సుప్రీంకోర్టును అనుమతించకూడదు. పార్లమెంట్ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా తీర్పులు ఇవ్వడాన్ని అనుమతించకూడదు... చట్టసభలో ప్రజాప్రతినిధులందరూ కలిసి తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వడాన్ని అనుమతించరాదు.. రాజకీయ పార్టీల పనితీరును ప్రశ్నించేలా తీర్పులు ఇవ్వకూడదు' అని ఆయన అభిప్రాయపడ్డారు. 'వివిధ రాజకీయ పార్టీలకు సహకరించిన సంస్థల పేర్లను బహిర్గతం చేయడం వల్ల కార్పొరేట్లు బలిపశువులవుతారు... తీర్పును అనుసరించి మొత్తం సమాచారాన్ని విడుదల చేస్తే, అంతర్జాతీయ వేదికలపై మనదేశం ఖ్యాతి దెబ్బతింటుంది' అని వ్యాఖ్యానించారు.



# డబ్బు సంపాదించాలనుకుంటున్నారా..



డబ్బు సంపాదించడం చాలా ముఖ్యం. కానీ, అందరూ ఇలా చేయలేరు. దీనికోసం సీక్రెట్స్ పాటించొచ్చు. అవేంటో తెలుసుకోండి. డబ్బు ఉంటే ఏ తప్పులు చేసినా పట్టించుకోరు. డబ్బుకి లోకం దాసోహం. అందుకే, చాలా మంది డబ్బు సంపాదించాలనుకుంటారు. ఇది ఆలోచనలో ఉంటుంది. కానీ, ప్రయత్నాల్లో ఉండదు. అలాంటి వారు కొన్ని టిప్స్ ఫాలో అయితే ఈజీగా మనీని సంపాదించొచ్చు. ధనవంతులు అవ్వాలంటే కొన్ని ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.


పెట్టుబడులు..డబ్బు సంపాదించాలంటే ముందుగా వచ్చే డబ్బుని కొన్ని చోట్ల పెట్టుబడులు పెట్టాలి. ఇలా పెడుతుంటే రోజులు మారే కొద్దీ మీ డబ్బు రెట్టింపు అవుతుంది. అయితే, అవి జెన్యూన్ అవునో కాదో తెలుసుకోండి. లేకపోతే మోసపోయే ప్రమాదముంది. అప్‌డేట్ అవ్వడం.. అదే విధంగా ముందుగా ప్రభుత్వాలు ఇచ్చే స్కీమ్స్, కొత్తగా వచ్చే మార్కెట్ అప్ డేట్స్ గురించి తెలుసుకోవాలి. కొన్ని సంస్థలు తక్కువ వ్యవధిలోనే మీ డబ్బుకి ఎక్కువ డబ్బుని కలిపి అదనంగా ఇస్తారు. వాటి గురించి తెలుసుకోవడానికి బిజినెస్ ఎక్స్‌పర్ట్స్‌ని అడిగి తెలుసుకోండి. వీటి వల్ల మీకు చాలా వరకూ అవగాహన వస్తుంది.

స్మార్ట్ వర్క్.. అందరికీ ఉండేది ఒకే సమయం. కానీ, దానిని విభజించుకునే పద్ధతి వేరుగా ఉంటుంది. డబ్బు సంపాదించే వారు హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కి ఇంపార్టెన్స్ ఇస్తారు. తమ డబ్బుని త్వరగా పెంచుకునేందుకు మార్గాలను అన్వేశిస్తారు. అదే విధంగా, మనీ మేనేజ్‌మెంట్, ట్యాక్సేషన్, ఇన్వెస్ట్‌మెంట్ పద్ధతులు ఇలా ఒక్కో విషయం గురించి ఆలోచించి అలా పెట్టుబడులు పెట్టి డబ్బు సంపాదిస్తారు.

చివరిగా.. డబ్బు సంపాదించడం ముఖ్యమే. కానీ, అందుకోసం ఎలా అయినా డబ్బు సంపాదించడం కాకుండా సరైన పద్ధతిలో డబ్బు సంపాదించాలి. అదే విధంగా ఈ వేటలో పడి మీ కుటుంబంతో గడిపే విలువైన సమయాన్ని దూరం చేసుకోవద్దు. అన్ని ఆస్వాదిస్తూనే మీ డబ్బుని పెంచుకునే ప్రయత్నం చేయండి. ఆల్ ది బెస్ట్












# ఈ వ్యాయామాలు చేస్తే.. మీ చేతులు నాజూగ్గా మారతాయి..!



కొంతమంది చేతులు లావుగా ఉంటాయి. వీళ్లు స్లీవ్‌లెస్ వేసుకోవడానికి అంతగా ఇష్టపడరు. చేతులను నాజూగ్గా మార్చడానికి కొన్ని వ్యాయామాలు సహాయపడతాయి. చాలామంది అమ్మాయిలు, మహిళలు.. స్లీవ్‌లెస్, షార్ట్‌హ్యాండ్స్ ఉన్న టాప్స్ వేసుకోవడానికి వెనకాడుతూ ఉంటారు. ఎందుకంటే వారి చేతులు బాగా లావుగా ఉండడమే. చాలామందికి మోచేతికి పైన కొవ్వు పేరుకుని చేతులు వదులుగా కనిపిస్తుంటాయి. దీనితో వాటిని కవర్ చేసుకోవడానికి.. లాంగ్ హ్యాండ్స్ ఉన్న డ్రెసెస్ మాత్రమే వేసుకుంటూ ఉంటారు.. స్లీవ్‌లెస్, షార్ట్‌హ్యాండ్స్ వేసుకోవడానికి ఎబ్బెట్టుగా ఫీల్ అవుతాయి. అయితే.. లావుగా ఉన్న చేతులను కొన్ని వర్కవుట్స్‌తో నాజూకుగా మార్చుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. పుషప్స్... నేలమీద బోర్లా పడుకోవాలి. రెండు చేతులను దూరంగా, అరచేతులు భూమికి ఆనేలా ఉంచాలి. అలాగే పాదాలను మునివేళ్లపై ఉంచి శరీరాన్ని అంతటినీ నెమ్మదిగా పైకిలేపి తిరిగి యథాస్థానానికి తేవాలి. ఛాతీ నుంచి మోకాళ్లవరకు భూమికి నెమ్మదిగా తాకేలా చేయాలి. తిరిగి వెంటనే శరీరాన్ని అరచేతులపై బ్యాలెన్స్ చేసుకుంటూ పైకి లేపాలి. ఈ వ్యాయామాన్ని కొత్తగా మొదలుపెట్టేవారు అయిదు నుంచి పదిసార్లు చేస్తే చాలు. ఇలా పుషప్స్ చేయడం ద్వారా చేతులు, భుజాల్లోని కండరాలు బలపడతాయి. చేతులలో కొవ్వు కరుగుతుంది. ఛాతీ, భుజాలు, కాళ్ల కండరాలతోపాటు నడుమునీ దృఢంగా చేస్తుందట. కాబట్టి, వారంలో కనీసం మూడు, నాలుగు రోజులు ఇవి చేయడం మంచిదని నిపుణులు అంటున్నారు.

బైసప్ కర్ల్స్.. చేతులలో కొవ్వు కరిగించడానికి.. 5 నుంచి 15 కేజీల మధ్య మీరు ఎత్తగలిగే వెయిట్ తీసుకోండి. వెన్నుని నిటారుగా ఉంచి, మోకాళ్లను మాత్రం కాస్త వంచి వాటిని నెమ్మదిగా భుజం వరకూ తీసుకురావాలి. ఆపై చేతి కండరాల్ని గట్టిగా హోల్డ్ చేయాలి. రెండు నిమిషాలాగి నెమ్మదిగా వదులుతూ యథాస్థానానికి చేతిని తీసుకురావాలి. ఇలా రోజూ ఐదారుసార్లు చేయాలి.

ట్రైసప్ ప్రెస్.. చేతుల్ని టోన్ చేయడానికి ఇది బెస్ట్ ఎక్స్‌అర్‌సైజ్. ముందుగా మీ పాదాలను భుజం వెడల్పులో ఉంచి, వెన్నుని నిటారుగా పెట్టి నిలబడండి. రెండు చేతులతో డంబెల్స్ పట్టుకోండి. ఆపై చేతుల్ని వదులుగా చేసి రెండు చేతులతో వెయిట్స్‌ని తలవెనక్కి తీసుకెళ్లండి. ఇప్పుడు చేతి కండరాల్ని బిగించి, నెమ్మదిగా వదలండి. ఇలా పది సార్లు చేస్తే సరి. కొవ్వు కరిగి చేతులు నాజూగ్గా మారతాయి. ఆర్మ్ సర్కిల్స్... నిటారుగా నిల్చొని రెండు చేతులను చాపి, వాటిని సర్కిల్ లాగా గుండ్రంగా తిప్పాలి. తర్వాత డైరెక్షన్ మార్చి మళ్లీ తిప్పాలి. ఇలా 30 సర్కిల్స్ చేయాలి. ఇలా చేయడం ద్వారా చేతుల్లోని కొవ్వు కరుగుతుంది. హ్యాండ్ స్ట్రెచ్... రెండు చేతులను వెనక్కి వంచి ఒకదాని సాయంతో మరొక దాన్ని బలంగా సాగదీయాలి. చేతులను ఇలా స్ట్రెచ్ చేయడం ద్వారా అక్కడి చర్మం బిగుతుగా మారుతుంది.

# నిద్రపోయేప్పుడు ఈ పొరపాట్లు చేస్తే.. మొటిమలు వస్తాయ్..!



అమ్మాయిలను ఎక్కువగా ఇబ్బందిపెట్టే.. సౌందర్య సమస్యల్లో మొటిమలు మొదటి ప్లేస్‌లో ఉంటాయి. మొటిమల కారణంగా నొప్పి, వాపు కూడా బాధపెడుతూ ఉంటాయి. మొటిమలు, మొటిమల కారణంగా వచ్చే మచ్చలు, గుంతలు మన ముఖాన్ని అందవిహీనంగా మారుస్తాయి. కాలుష్యం, శరీరంలో వేడి, అధిక సెబమ్ విడదల కావడం, హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపాలు, జన్యుపరమైన సమస్యలు వంటి కారణాల వల్ల మొటిమల సమస్య వేధిస్తూ ఉంటుంది. అంతేకాదు, మనం నిద్రపోయే విధానం కారణంగానూ, నిద్రపోయేప్పుడు మనం చేసే పొరపాట్ల కారణంగా మొటిమల సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

మేకప్ రిమూవ్ చేయకుండా నిద్రపోతున్నారా.. కొంతమంది ఓపిక లేక, నిర్లక్ష్యం కారణంగానూ..







కొందరు మేకప్ రిమూవ్ చేయకుండానే నిద్రపోతూ ఉంటారు. కొందరైతే మేకప్ సరిగ్గా రిమూవ్ చేయకుండా నిద్రపోతూ ఉంటారు. ఫలితంగా చర్మ రంధ్రాల్లో మేకప్ అవశేషాలు ఉండిపోయి.. మూసుకుపోతాయి. తద్వారా మొటిమలొస్తాయి. అంతేకాదు, మనం నిద్రపోయినప్పుడు.. శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలు పూర్తిగా పడిపోతాయి. తద్వారా చర్మంలో ఎక్కువ కొలాజెన్ ఉత్పత్తై.. చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఇది మన సౌందర్యాన్ని పెంచుతుంది. ఇది జరగాలంటే.. చర్మంపై ఎలాంటి మేకప్ ఉత్పత్తులు లేకుండా, క్రీమ్‌లు వాడకుండా ఉండడం మంచిది.

తలకు నూనె ఎక్కువ పెడుతున్నారు..

కొందరు ఉదయం తలస్నానం చేయవచ్చని.. రాత్రి పూట తలకు, జుట్టుకు ఫుల్‌గా నూనె పెట్టి నిద్రపోతుంటారు. అయితే, దీనికారణంగా.. మొటిమల సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. కుదుళ్లలోని జిడ్డుదనం పరోక్షంగా ముఖ చర్మంపై సీబమ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇలా అవసరానికి మించి ఎక్కువ నూనెలు ఉత్పత్తవడం వల్ల ముఖంపై మొటిమలొస్తాయి. కాబట్టి పడుకునే ముందు ఈ అలవాటును మానుకోమంటున్నారు నిపుణులు. దీనికి ప్రత్యామ్నాయంగా.. తలస్నానం చేయడానికి రెండు గంటల ముందు జుట్టుకు నూనె పట్టించి.. తలస్నానం చేయండి.

దిండు కవర్లు శుభ్రంగా లేకపోయినా..

కొందరు దిండు కవర్లు.. రెగ్యులర్‌గా మార్చరు. దీని కారణంగానూ మొటిమల సమస్య ఎదురవుతుందని నిపుణులు అంటున్నారు. సాధారణంగా మన చర్మం విడుదల చేసే నూనెలు, చెమట, బ్యాక్టీరియాతో పాటు మృతకణాలూ దిండు పైకి చేరతాయి. రోజూ ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. ఇక ఇదే దిండును రోజుల తరబడి ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి చేరి.. వాటిని మూసేస్తాయి. ఫలితంగా మొటిమలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారానికోసారి తప్పకుండా దిండు కవర్లను మార్చడం, దిండ్లను వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం, సిల్క్ బెడ్‌షీట్లు, దిండు కవర్లను ఉపయోగించడం మంచిది.



# పిల్లలు ఫోన్స్ ఎక్కువగా వాడుతున్నారా..









నేటి కాలంలో పిల్లలు ఫోన్స్‌కే అడిక్ట్ అయిపోతున్నారు. ఆ అలవాటుని దూరం చేయాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. పెరిగే పిల్లల్ని ఫోన్స్‌కి ఎంత దూరంగా ఉంచితే అంత మంచిది. కానీ, పిల్లలు ఫోన్ లేకుండా ఉండలేని పరిస్థితి. వారు కడుపు నిండా తినాలన్నా, పేరెంట్స్‌ని డిస్టర్బ్ చేయొద్దొన్నా మొదటగా వారిని ఎంగేజ్ చేసేది ఫోన్స్. కానీ, ఫోన్ వాడకం అంత మంచిది కాదు. ఈ అలవాటుని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

ఎంగేజ్ చేయడం.. అదే విధంగా, పిల్లలకి రకరకాల కళల్లో వారిని ఎంగేజ్ చేయాలి. ఉదహారణకి సంగీతం, పేయింటింగ్, డ్యాన్స్ ఇలా వారికి వేటిపై ఇష్టముందో తెలుసుకుని వాటిని నేర్చుకునేలా చేయండి. దీని వల్ల వారు కొత్త విషయాలని నేర్చుకుంటారు. దీంతో వారు ఫోన్ వాడకం తగ్గుతుంది.

బయట ఆడుకోనివ్వడం.. ఇంతకుముందు కాలంలో పిల్లలు బయట ఎక్కువగా ఆడుకునేవారు. కానీ, ఈ మధ్యకాలంలో పేరెంట్స్ అలా ఆడుకోనివ్వట్లేదు. ఇంట్లోనే బొమ్మలు కొనిచ్చి ఆడుకోమంటున్నారు. వీటి వల్ల పిల్లలు బోర్‌గా ఫీల్ అవుతారు. అలా కాకుండా ఉండాలంటే పిల్లల్ని బయటికి పంపించి ఆడుకోనివ్వండి. కొత్తగా పరిచయాలు, స్నేహాలు మొదలైతే వారు ఫోన్స్, టీవీల నుంచి దూరమవుతారు. బయట ఆడుకుంటారు. దీంతో వీరు మానసికంగా హెల్దీగా ఉంటారు.

కథల పుస్తకాలు.. అదే విధంగా పిల్లలకి మంచి బొమ్మలతో ఉండే కథల పుస్తకాలు, సాహిత్యం వంటివి ఇచ్చి చదువుకోమనొచ్చు. వీటి వల్ల పిల్లలు ఫోన్స్‌కి దూరం అవుతారు. కాబట్టి, ఇలా కూడా ట్రై చేయొచ్చు.

మీరు వాడకుండా.. అదే విధంగా, ఎప్పుడైనా పిల్లలు తల్లిదండ్రుల్ని చూసే ప్రతి విషయాన్ని నేర్చుకుంటారు. అందుకే వారి ముందు మీరు కూడా ఫోన్ వాడకాన్ని తగ్గించండి. వీలైతే వారు లేని సమయంలో ఫోన్స్ వాడండి. వారితో టైమ్ స్పెండ్ చేయండి. వారిని మరో పనిలో ఎంగేజ్ చేసి అప్పుడు మీరు ఫోన్ వాడేలా చూసుకోండి. అది కూడా అవసరం ఉంటేనే ఫోన్ వాడండి.

# హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నప్పుడు తినండి..











రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే చాలా సమస్యాలు. ఈ సమస్య తగ్గాలంటే ఐరన్ రిచ్ ఫుడ్స్ తినడం మంచిది. అవేంటో తెలుసుకోండి. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నప్పుడు వీటిని తినండి.. హిమోగ్లోబిన్ ఎర్ర రక్త కణాల్లో ఉండే ప్రోటీన్. ఇది శరీరానికి ఆక్సిజన్‌ని తీసుకెళ్తుంది. హిమోగ్లోబిన్ తయారు అవ్వడానికి ఐరన్ చాలా అవసరం. మీరు తీసుకునే ఫుడ్‌లో ఐరన్ లేకపోతే, శరీరం తగినంత ఎర్ర రక్త కణాలకు ఉత్పత్తి చేయలేకపోతుంది. దీంతో కణాలకు హిమోగ్లోబిన్ లోపిస్తుంది. హిమోగ్లోబిన్ తగ్గితే.. బాడీలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గితే రక్తహీనత ఏర్పడుతుంది. దీంతో నీరసం, బలహీనమవ్వడం, ఇతర సమస్యలకి కారణమవుతుంది. ఇలాంటప్పుడు హిమోగ్లోబిన్ స్థాయిలు పెరిగేందుకు డాక్టర్‌ని సంప్రదించడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకుంటే మీ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు.


గుడ్డు.. గుడ్డు కూడా ఐరన్‌కి మూలం. దీనిని తినడం వల్ల కూడా హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. దీంతో ఐరన్‌ని బాడీ అబ్జార్బ్ చేసుకుంటుంది. ఉడికించిన ఓ గుడ్డులో ఐరన్ ఉంటుంది. కాబట్టి, రోజూ గుడ్లు తినడం మంచిది. నారింజ, నిమ్మ.. ఈ రెండు పండ్లు కూడా ఐరన్ శోషణని పెంచుతుంది. ఈ సిట్రస్ ఫ్రూట్స్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ మొక్కల ఆధారిత మూలాల నుండి ఇనుము శోషణని పెంచుతుంది. ఐరన్ రిచ్ ఫుడ్స్‌తో పాటు విటమిన్ సి రిచ్ ఫుడ్స్ తింటే ఐరన్ శోషణని పెంచుతుంది..

పాలకూర.. పాలకూరలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన ఫోలేట్, ఐరన్ శోషణని మెరుగ్గా చేసే విటమిన్ సి వంటి ముఖ్య పోషకాలు కూడా ఉన్నాయి. వీటిని మీరు కూర, సలాడ్స్, ఆమ్లెట్స్, స్మూతీస్‌లా చేసుకుని తినొచ్చు.

హలీమ్ సీడ్స్.. వీటినే ఆలివ్ సీడ్స్, గార్డెన్ క్రెస్ సీడ్స్ అని కూడా అంటారు. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఈ చిన్న గింజల్ని తీసుకుంటే హిమోగ్లోబిన్ పెరుగుతుంది. 100 గ్రాముల హలీమ్ సీడ్స్ తింటే 11ఐరన్ పెరుగుతుంది. ఈ గింజల్లో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ సిలు కూడా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఫోలిక్ యాసిడ్ ఎర్ర రక్త కణాలు పెరుగుతాయి. విటమిన్ సి ఇనుము శోషణని పెంచుతుంది. వీటిని మీరు సలాడ్స్, పెరుగు, స్మూతీల్లో కలుపుకుని తినొచ్చు. దానిమ్మ.. దానిమ్మ మంచి టేస్టీ ఫ్రూట్. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దానిమ్మలో విటమిన్ సి కంటెంట్ ఐరన్ శోషణని పెంచుతుంది. దానిమ్మ గింజల్ని తీసుకున్నా, ఆ జ్యూస్ తాగినా హిమోగ్లోబిన్ పెరుగుతుంది. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. అందుకే, వీటిని తీసుకోవడం మంచిది.




# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు




పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్
దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్న ప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

# రాజ్ కుమార్ రావుతో కీర్తి సురేష్ జోడీ

ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో రఫ్తార్‌బాలీవుడ్ విలక్షణ నటుడు రాజ్ కుమార్ రావు మరియు సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తొలిసారిగా జతకట్టబోతున్నారు. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'రఫ్తార్'. ఇంటెన్స్ థ్రిల్లర్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టును రాజ్ కుమార్ రావు భార్య, నటి పత్రలేఖ తన సొంత నిర్మాణ సంస్థ 'కాంపా ఫిల్మ్స్'పై అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సమర్పణలో నిర్మించబోతుంది. విద్యా వ్యవస్థలోని చీకటి కోణాలు, కార్పొరేట్ పోటీ, సక్సెస్ కోసం ఆరాటపడే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ముఖ్యంగా డబ్బు, అధికారం మనుషుల సంబంధాలను ఎలా మారుస్తాయనే అంశాన్ని దర్శకుడు ఆదిత్య నింబాల్కర్ ఈ థ్రిల్లర్‌లో చూపించబోతున్నారు. ఇక నేషనల్ అవార్డు గ్రహీతలైన రాజ్ కుమార్ రావు, కీర్తి సురేష్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు అనురాగ్ ఠాకూర్, తాన్యా మణిక్తలా మరియు రజత్ కపూర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో 'సెక్టార్ 36'తో మెప్పించిన ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో కథనం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ భారీ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.



# డేట్స్ కుదరక దురంధర్ వదులుకున్నా






సీనియర్ నటుడు అనిల్ కపూర్ వెల్లడిప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'ధురంధర్ 2' రణ్‌వీర్ సింగ్ ప్రధానపాత్రలో ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో తాను అతిథి పాత్ర వదులుకోవాల్సి వచ్చిందని బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ సినిమాలో ఓ కీలక అతిథి పాత్ర కోసం ఆదిత్య నన్ను సంప్రదించారు. అందులో నటించాలని నేనూ కోరుకున్నా. కానీ, ఆ సమయంలో అప్పటికే మరో దర్శకుడికి డేట్స్ ఇచ్చేశాను. దీంతో 'ధురంధర్ 2'లో నటించలేకపోయాను. ఒకరికి ఇచ్చిన డేట్స్‌ను క్యాన్సిల్ చేసి.. మరో సినిమాను అంగీకరించడం సమంజసం కాదు. అందులో నటించే అవకాశం కోల్పోవడం నా దురదృష్టమే.. కానీ నా బాధ్యత ముందు ఇది చిన్న విషయం. నాకు వృత్తిపై ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ వల్లే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. చిత్రపరిశ్రమలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు. ఇచ్చిన మాట మీద నిలబడటం చాలా ముఖ్యం అని అనిల్ కపూర్ చెప్పారు. భవిష్యత్తులో ఆదిత్య సినిమాలో నటించే అవకాశం రావాలని కోరుకున్నారు. 'ధురంధర్' సూపర్ హిట్ కావడంతో దీని సీక్వెల్‌పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ప్రీబుకింగ్స్‌లో ఈ చిత్రం హవా చూపిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం పెయిడ్ ప్రీమియర్స్, అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే రూ.27 కోట్లు వసూళ్లు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకూ 5లక్షలకు పైగా టికెట్స్ సేల్ అయినట్లు తెలుస్తోంది. ఇంకా విడుదలకు సమయం ఉండడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 9530 థియేటర్స్‌లో ఈ చిత్రం విడుదల కానుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే విడుదలై రికార్డులు బ్రేక్ చేయగా.. రెండో భాగాన్ని ఒకేసారి ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.

# ఉస్తాద్‌కు దురంధర్-2 ప్రీ బుకింగ్స్ జోరు

ఉస్తాద్‌కు పోటీగా భారీగా టిక్కెట్ల అమ్మకాలు హైదరాబాద్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ ద రివెంజ్ ' సినిమాకు ఊహించని స్థాయిలో స్పందన లభిస్తోంది. బుక్‌మైషోలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైనప్పటి నుంచి టికెట్ అమ్మకాలు ఏమాత్రం తగ్గకుండా రోజురోజుకూ మరింత పెరుగుతున్నాయి. బాలీవుడ్ సినిమా అయినప్పటికీ, టాలీవుడ్ టైర్-1 స్టార్ హీరో సినిమా తరహాలో బుకింగ్స్ ట్రెండ్ కనిపించడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. మార్చి 19న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' భారీ స్థాయిలో విడుదల కానుంది. నగరంలో ఇప్పటికే ఆ సినిమాకు రిలీజ్ ఫీవర్ నెలకొన్నప్పటికీ, దానికి ముందు రోజు అంటే మార్చి 18న ప్లాన్ చేసిన 'ధురంధర్ 2' ప్రీమియర్ షోలు కూడా భారీ స్పందనను సొంతం చేసుకుంటున్నాయి. ప్రస్తుతం నగరంలోని ప్రముఖ మల్టీప్లెక్స్‌లలో టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి. ముఖ్యంగా గచ్చిబౌలిలోని ఏఎంబీ సినిమాస్‌లో ప్రీమియర్ షోలు ఇప్పటికే హౌస్‌ఫుల్ అయ్యాయి. అలాగే ప్రసాద్స్ మల్టీప్లెక్స్ లో కూడా బుకింగ్స్ ఫాస్ట్ ఫిల్లింగ్ మోడ్‌లో కొనసాగుతున్నాయి. నగరంలోని మిగతా మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా టికెట్లు వేగంగా అమ్ముడవుతుండటంతో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాకి సంబంధించి కొన్ని అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా సినిమా రన్‌టైమ్ దాదాపు 3 గంటల 55 నిమిషాలు ఉండటం, ప్రేక్షకులను ఆలోచనలో పడేసే సూచనలు ఉన్నాయని అంటున్నారు. ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఇలాంటి సినిమాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుంది. అయినప్పటికీ ఈ అంశాలు ఏవీ 'ధురంధర్ 2' క్రేజ్‌ను తగ్గించలేకపోయాయి. ప్రస్తుతం కనిపిస్తున్న అడ్వాన్స్ బుకింగ్స్‌ను చూస్తే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి ఉన్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా కంటెంట్‌పై ఉన్న హైప్ కారణంగా ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇక ప్రీమియర్ షోలకే ఈ స్థాయి స్పందన లభిస్తే, విడుదల తర్వాత సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే వీకెండ్ కలెక్షన్లు భారీగా ఉండే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' బుకింగ్స్ టాలీవుడ్ స్టార్ హీరోల సినిమాల స్థాయిలో దూసుకెళ్తుండటం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.






# 15న ఉస్తాద్ ప్రీరిలీజ్ వేడుకలు

## ఈవెంట్ బద్దలై పోవాలన్న హరీశ్ శంకర్

పవన్‌కల్యాణ్ అభిమానులకు మరో శుభవార్త. పవన్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రీ-రిలీజ్‌వేడుక ఖరారైంది. మార్చి 15న హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5గంటల నుంచి ఈవెంట్ మొదలవుతుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అలాగే దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఈసారి ఈవెంట్ బద్దలైపోవాలి ఫ్రెండ్స్' అని పేర్కొన్నారు. ఇక శనివారం సాయంత్రం 'ఉస్తాద్' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. రాశీఖన్నా, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్న ఈ మూవీ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గబ్బర్ సింగ్' తర్వాత హరీశ్-పవన్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి.





# దురంధర్ మూవీ టేకింగ్ సూపర్బ్

అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849.  RNI Aptel2015/62159.